జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 03 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 26 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది.

మిగతా1 2లో..

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

- కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం
- లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

రాయపూర్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ

మిగతా 2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలేవి?

చర్యలు తీసుకోకపోయినా చూస్తూ కూర్చోవాలా?

కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా?

లాయర్ ముకుల్ రోహత్గీని ప్రశ్నించిన సుప్రీం

స్పీకర్ విశేషాధికారాలను కోర్టులు హరించలేవు

సభాపతి నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్ష

అసెంబ్లీ స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలి

సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించలేం

సుప్రీంలో ముకుల్ రోహిత్గి కీలక వాదనలు

పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీంలో వాదనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయర్ల వాదనలు విన్నది. బుధవారం నాడు స్పీకర్ తరపున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. నేటి ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది. సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు. స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే

మిగతా 2లో..



# లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు

## సభలో వాడీవేడీగా చర్చ..

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు




న్యూఢిల్లీ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది..

మిగతా 2లో..



# రాహుల్ ఆదేశాల మేరకు బీసీ కులగణన

## తెలంగాణలో బీసీ బిల్లును ఆమోదించండి

గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడంలేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డు వేయొద్దు

జంతర్‌మంతర్ బీసీ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి): బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు

మిగతా 2లో..

## రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

భూములను కాపాడాలన్న ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్

ఢిల్లీ పెద్దలకు కప్పం కోసమేనని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపణ

న్యూఢిల్లీ/హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం సెంట్రల్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీఆర్ఎస్‌వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు ఎమ్మెల్సీ కలిశారు. భూములను కాపాడాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిని కలిశామన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. మానవత్వం లేకుండా కర్కషత్వంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ–లో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని.. రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ కోసం యూనివర్సిటీ–ని

మిగతా 12లో..

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

## రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన

మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు



గజ్వేల్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు– చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్

మిగతా 12లో..

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ

మిగతా 12లో..

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1వరకు సెలవులు

సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి

మిగతా 12లో..

## అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి వాయుసేన గ్రీన్ సిగ్నల్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు, తెలంగాణ ప్రజలందరి కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ లో ఏర్పాటు చే య తలపెట్టిన పౌర విమానా శ్రయానికి భారత వాయుసేన (ఐఏఎఫ్) అంగీకారం తెలిపిన ట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభు త్వం ఇప్పుడు ఆదిలాబాద్ ఎ యిర్ పోర్ట్ కు భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలల స్వ ల్పవ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సా ధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కి న ఫలితమని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అదిలాబాద్ విమా నాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందు బాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## కాంగ్రెస్ తీరుమార్చుకోవాలి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పయనం అగమ్యగోచరంగా ఉంది. ముఖ్యంగా ఎపిలో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అక్కడ ఎవరు వచ్చినా ఆ పార్టీ బతికి బట్టకట్టడం కష్టం. గత ఎన్నికలకు ముందు షర్మిల పగ్గాలు చేపట్టినా పెద్దగా లాభం లేకుండా పోయింది. చివరకు ఆమె కూడా గెలవలేదు. వైఎస్ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడంలో జగన్ సఫలమైనా..పాలనలో విఫలం అయ్యారు. స్వార్థపూరిత రాజకీయాలు జగన్ పతనాన్ని శాసించాయి. ఇప్పుడు షర్మిల పోరాటం వల్ల జగన్‌కు నష్టం జరగిందే తప్ప కాంగ్రెస్‌కు లబ్ది చేకూరలేదు. తెలంగాణలో బిజెపికి దక్కాల్సిన అధికారం అనూహ్యంగా కాంగ్రెస్‌కు దక్కింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక చేస్తున్న కార్యక్రమాలు కొంతమేరే ఫలితం ఇచ్చినా, సమర్థ నేతగా రుజువు చేసుకోలేక పోతున్నారు. బహునాయకత్వం, ప్రతిదానికీ హైకామండ్ ముందు మోకరిల్లాల్సి రావడం వంటి కారణాల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో పలచనవుతోంది. మంత్రులతంతా ఎవరికివారు యమునా తీరే అన్నట్లుగా ఉ ంటున్నారు. తమ శాఖల పరిధిలోని కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయలేక పోతున్నారు. దేవాయదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు ఈ రెండు శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడం లేదు. అడవుల పెంపకం లేదు. కోతులు గ్రామాలను పట్టిపీడిస్తున్నా పట్టించుకోవడం లేదు. దేవాలయ భూముల చెరను విడిపించలేకపోతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలకే పరిమితం అయ్యారు. ఎక్కడా రోడ్ల అభివృద్ధి జరగడం లేదు. రాజధాని హైదరాబాద్ అంతర్గత రోడ్లు ఏడాది దాటినా అభివృద్ధిక నోచలేదు. గ్రామాల్లో నిధులు విడుదల కాకపోవడంతో పనులు పడకేశాయి. ఇలా ఒక్కోమంత్రి తీరు ఒక్కోలా ఉంది. శాఖల్లో పనులు సక్రమంగా సాగడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ప్రజలను పట్టించుకోదు.. ప్రతిపక్షంలో ఉంటే విపక్షంగా గట్టి పాత్ర నిర్వహించదు. అధికారం కోసం వెంపర్లాడడం తప్ప అణగిమణిగి ఉండాలన్న ఆకాంక్ష కానరాదు. పార్టీని బలోపేతం చేయడం కోసం ఎవరూ పాటుపడరు. పాటుపడేందుకు ఎవరైనా ముందుకు వస్తే కాళ్లు లాగేస్తుంటారు. అధికారం వస్తే పదవుల కోసం పాకులాడుతారు. అధికారం లేకుంటే కీచులాటతో పార్టీని భ్రష్టు పట్టిస్తుంటారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఒకరిపై ఒకరికి విశ్వాసం ఉండదు. నాయకత్వాన్ని సహించే లక్షణం లేదు. నాయకుడు ఎవరైనా కాళ్ళల్లో కట్టెలు పెట్టడం అలవాటు. అలా పార్టీకిచేటు జరుగుతున్నా పట్టించుకోరు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇదే ధోరణి కనిపిస్తోంది. బిఆర్‌ఎస్, బిజెపిలు చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టలేక పోతున్నారు. హైదరాబాద్ భూముల విషయంలో వీరి వాదన పేలవంగా ఉంది. నిజానికి భూమిని కోర్టులో పోరాడి దక్కించుకుంటే దానిని రక్షించాలి తప్ప అమ్మరాదు. సన్నబియ్య, పెన్షన్ల పేరుతో దుబారా చేసే బదులు దుబారాకు కళ్లెం వేయాలి.ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే అధికార కూటమిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది నిజంగా ఆత్మహత్య సదృశ్యమే. ఇలా జాతీయ స్థాయిలోనూ కనిపిస్తాయి. అధికారంలో ఉంటే కళ్లు నెత్తికెక్కుతాయి. పార్టీలో ఎవరైనా పెత్తనం చెలాయిస్తారని భావిస్తే అలాంటి వారిని అసలు చేరకుండా అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. పార్టీపరంగా రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉంటారే తప్ప పరిష్కారనికి ముందుకు రారు. జాతీయస్థాయిలో అయినా.. రాష్ట్రస్థాయిలో అయినా ఇదే పరిస్థితి ఉంటుంది. తాజాగా తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులు కూడా ఇందుకు భిన్నం కాదు. రేవంత సిఎంగా ముందుకు నడుస్తున్న వేళ..పటిష్ట నిర్ణయాలపై చర్చించడం లేదు. సమస్యలను చర్చించి పరిష్కరించే చర్యలు కానరావడం లేదు. ఉమ్మడిగా పినచేయడం లేదు. కేవలం రేవంత్ మాత్రమే అందరినీ కలుపుకుని పోయేలా ఉంటున్నారు. పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పెద్దగా పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నాలు చేయడం లేదు. పార్టీ పరువు పోయినా, ఉన్న వారు బయటకు పోతున్నా.. ఉన్నవారు మాత్రం బింకాన్ని వదలకుండా తమకోసం పోరాడుతారు. తెలంగాణలోని పలువురు కాంగ్రెస్ నేతలకు కూడా ఈ జాడ్యం పట్టుకుంది. పార్టీలో వ్యతిరేకంగా పనిచేయడం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా పరిగణించి..రేవంత్ రెడ్డికి పూర్తి అధికారం ఇచ్చి నడిపించడం లేదు. ఎందుకంటే రాజకీయాలు చేయడం అక్కడే మొదల వుతోంది. అధిష్టానం కర్నాటక, తెలంగాణలను పిండేస్తోందని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ భూముల అమ్మకం వెనకా ఒత్తిళ్లు ఉన్నాయని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ బలహీన పడితే, ఆ పరిస్థితి ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే లాభిస్తుంది. కొన్ని రాష్ట్రాలలో మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఎదురెదురు నిలిచి ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో బీజేపీ బలహీన పడితే కాంగ్రెస్ కొంత లబ్ధి పొందవచ్చు. బీజేపీ ఎంత బలహీనపడినా, కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం అనుమానమే. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి, కాంగ్రెస్÷–కు సవాలుగా ఉన్నాయి. తమ రాష్ట్రాలలో బీజేపీని, కాంగ్రెస్‌ను ఓడించిన ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో అధికారంలో కొనసాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ గత బిఆర్‌ఎస్ పాలనకు భిన్నంగా నడుచుకోవాలి. మాటలు, పదేపదే విమర్శలు కట్టిపెట్టి ప్రజల కోం అంతా కలసి పనిచేయాలి. హైదరాబాద్ భూముల వివాదాన్ని పక్కన పెట్టాలి. వాటిని అమ్మాలన్న ఆలోచనను పక్కకు పెట్టాలి. అందుకు ప్రత్యమ్నాయంగా ఉచిత పథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే పార్టీకి ఆదరణ పెరుగుతుంది. పార్టీని, ప్రభుత్వాన్ని ఇలాగే కొనసాగిస్తే కాంగ్రెస్ గత చరిత్ర పునరావృతం కాగలదు.

## తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

### భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
### రేవంత్‌కు పాలన చేతకావడం లేదు : ఎమెల్సీ కవిత

హైదరాబాద్, ఏప్రిల్2(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

## ఖాళీ జాగాలో చెట్లు పెరుగుతే అడవి అవుతుందా?

### హెచ్‌సియూ భూముల్లో ఇంచు కూడా తీసుకోలే: జూపల్లి

హైదరాబాద్,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి): సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా తీసుకోలేదని తేల్చి చెప్పారు. అయితే, ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీకి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు అన్నారు. ఇక, హెచ్‌సీయూలో చెట్లు–పెరిగితే అడవి అయిపోతుందా అని ప్రశ్నించారు.

ఇక, 20 సంవత్సరాల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు– పెరుగుతాయి కదా అని మంత్రి జూపల్లి తెలిపారు. పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇక్కడ భూమి తీసుకున్నందుకు మరో చోట భూమిని యూనివర్సిటీ–కి ఇచ్చారని తెలిపారు. 400 ఎకరాల భూమి వెనక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలేవి?

మొదటిపేజీ తరువాయి..

సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్ల స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు.

ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది. కాగా తెలంగాణలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయిన ఎమ్మెల్యేల కేసులో ఈ రోజు సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఈ అనర్హత వేటు విషయమై తెలంగాణ స్పీకర్ కు సుప్రీంకోర్టు తలంటు పోసిన సంగతి తెలిసిందే కదా. తాజాగా సుప్రీంకోర్టులో తెలంగాణ స్పీకర్ తరుపున ముకుల్ రోహిత్గి కీలక వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని ఈ సందర్భంగా తెలిపారు. సభాపతి ఒకసారి నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్షకు అవకాశం ఉంటుందన్నారు. అసెంబ్లీ స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం సరికాదన్నారు. స్పీకర్ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించలేమా అని జస్టిస్ గవాయ్ ముకుల్ రోహిత్గిని ప్రశ్నించారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయన్న న్యాయమూర్తి... స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని న్యాయమూర్తి ప్రశ్నించారు.ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ



జనవరి 15న బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇప్పటికే అందులో గూడెం మహిపాల్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు కొందరు సొంత పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు పడే ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది. ఆయన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే.. కాంగ్రెస్ పార్టీ తరుపున గత సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్ సభ సభ్యుడిగా పోటీ చేసిన సంగతి తెలిసిందే కదా. దీంతో ఆయనపై అనర్హత వేటు పడటం గ్యారంటీ అని చెబుతున్నారు. మరోవైపు మిగిలిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో ఎలాంటి పరిణామం చోటు చేసుకుంటుందో చూడాలి.

# రాహుల్ ఆదేశాల మేరకు బీసీ కులగణన

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉ ండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉ లుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు– 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ– అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరపున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ– ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు



మొదటిపేజీ తరువాయి..

ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు.




అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉ భయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉ పయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు– ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు– ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ– నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

## ఆదిలాబాద్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పలువురు అధికారులు







**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) :** కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వెనుకబడిన తరగతు ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌ డ్, 315, వ వర్ధంతికార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని స ర్దార్ సర్వాయి పాపన్న చిత్ర ప టానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, బిసి వెల్ఫేర్ అ ధికారి రాజ లింగు, బిసి నాయ కులు, ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

• చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) :** ఉట్నూర్ మండల కేంద్రంలోని గంగన్నపేట కాలనీలో కొత్త మ హేందర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంత ప్రజలతో పాటు మం డల వాసుల దాహార్తిని తీర్చేం దుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమని అన్నారు. ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలను సద్వినియోగం చే సుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, వేసవికాలం అయినందున వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** బహుజనుల రాజ్యాధికారం కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, మహనీయుల చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికారులతో హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బానిస ప్రజల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు



• మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు

• కొమరం భీమ్ జిల్లా జై గౌడ జాతీయ కమిటీ జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని సతీష్ గౌడ్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్315 వ వర్ధంతి సందర్భంగా కొమరం భీం జిల్లా జై గౌడ జాతీయ కమిటీ జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బైరగొని సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఔరంగజేబు చక్రవర్తిని ఎదురించింది ఒక్క మరాఠా వీరులు మాత్రమే కాదు తెలంగాణ వాళ్లు కూడా దాన్నే నిజం అనుకుంటున్నరు. మహాత్మా పూలే కంటే ముందే గోల్కొండ గద్దపై సామాజిక న్యాయాన్ని అమలుచేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది కూడా వీరోచిత చరిత్ర అన్న సంగతి చాలా మందికి తెలియదు. శివాజీ సంభాజీ లెక్కనే మొఘల్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన పాపన్న గౌడ్ వరంగల్ జిల్లా ఖిలాషపూర్‌లో 1650 అగష్టు 18న పుట్టిండు జమీన్ దార్లు,జాగీర్ దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా మొదలైన పాపన్న గౌడ్ తిరుగుబాటు గొల్లకొండ కోటను గెలిచేదాకా ఆగలేదు చాకలి సర్వన్న మంగలి మాసన్న కుమ్మరి గోవిందు జక్కుల పెరుమాండ్లు దూదేకుల పీర్ మహ్మద్ కొత్వాల్ మీర్ సాహెబ్ వంటి బహుజన వీరులతో గెరిల్లా సైన్యాన్ని తయారుచేసిన పాపన్న అగ్రకుల భూస్వాముల వ్యాపారుల గడీలపై కోటలపై దాడి చేసి సంపదను బహుజన పేదలకు పంచిండు గడీల్లో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించిండు వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ లో పటిష్టమైన కోటను కట్టించిండు పన్నెండు మందితో ప్రారంభమైన పాపన్న గౌడ్ సైన్యం పన్నెండు వేలు అయింది చిన్న చిన్న సంస్థానాలను గెలిచి రాజ్యాన్ని విస్తరించిండు మర ఫిరంగుల నుంచి అశ్వబలం వరకు ఒక రాజ్యానికి ఉండవలసిన అన్ని రకాల సైనిక సంపత్తిని సమకూర్చుకున్నడు. మొఘల్ సామ్రాజ్యానికి కీలకమైన దక్కన్ ప్రాంతంలో పాపన్న గౌడ్ చేస్తున్న తిరుగుబాటు నాటి చక్రవర్తి ఔరంగజేబును చికాకు పరిచింది అందుకే తన సేనాని రుస్తుంఖాన్ ను 1706 లో పాపన్న మీదకు పంపిండు గెరిల్లా యుద్ధ తంత్రంలో ఆరితేరిన గౌడ్ సాబ్ సైన్యం ముందు మొఘల్ ఆర్మీ నిలవలేకపోయింది. 1707 లో ఔరంగజేబు చనిపోయినంక మొఘల్ సింహాసనాన్ని బహదూర్ షా అధిష్టించిండు. అతని తమ్ముడైన బీజాపూర్ సుల్తాన్ మహ్మద్ కామ్ బక్ష్ కు ఇది నచ్చలేదు ఇంకేముంది తిరుగుబాటు మచీపట్నంలో ఉన్న డచ్ ఇంగ్లీష్ వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు కొన్న కుటుంబ గొడవల్లో మొఘలులు ఉండగానే వేలాది సైన్యంతో వరంగల్ కోటను స్వాధీనం చేసుకున్నడు. తరువాత భువనగిరి ఖిల్లాపై బహుజన జెండాను ఎగురవేసిండు. పాపన్న పోరాటం గురించి తెలుసుకున్న బహదూర్ షా అతనికి స్నేహ హస్తం అందించిండు అధికారిక గుర్తింపు కోసం కప్పం చెల్లించి రాజ్యపాలన చేసుకోవచ్చన్న షా ఆఫర్ ను పాపన్న తెలివిగా ఉపయోగించుకున్నడు 14 లక్షల రూపాయలతో పాటు మొఘల్ సైనికులకు భారీగా ఆహారధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువులు ఇచ్చి ప్రతిఫలంగా గోల్కొండ కోటకు రాజు చేయాలని షరతు విధించిండు అనుకున్నది సాధించి గోల్కొండ కోటకు రాజైండు పాపన్న గౌడ్ పరాక్రమంలోనే కాదు రాజనీతిలో కూడా పాపన్న ఏ చక్రవర్తికి తీసిపోడు స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు అమలుచేసిండు కులవృత్తులను ప్రోత్సహించిండు వేలాది ఎకరాల్లో తాటి,ఈత,జీలుగు చెట్లను నాటించిండు అయితే ఒక కల్లుగీసేవాడు గోల్కొండ కు రాజు కావడాన్ని కొన్ని కులాలు జీర్ణించుకోలేకపోయాయి. బహదూర్ షాకు లేనిపోని మాటలు చెప్పి పాపన్నపై యుద్ధానికి రెచ్చగొట్టినయి. 1709లో తాడికొండలో మొఘల్ సైన్యంతో కొన్ని నెలల పాటు జరిగిన యుద్ధంలో పాపన్న హుస్నాబాద్‌లో అజ్ఞాతంలో ఉన్న పాపన్న గౌడ్ ఆచూకీని ఒక ద్రోహి ద్వారా తెలుసుకున్న మొఘల్ సైనికులు సర్దార్ తలను నరికి బహదూర్ షాకు బహుమానంగా పంపిన్రు మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడదీసిన్రు స్వయంపాలన కోసం ఉద్యమించిన వీరుడిగా చరిత్రలో నిలిచిన పాపన్నకు రావలసినంత గుర్తింపు రాలేదు. అదే కాలంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులకి కి మన పాపన్న ఏ మాత్రం తక్కువ కాదు కాని ఏం జరిగింది శివాజీని కులాలకు అతీతంగా ఓన్ చేసుకుంటున్నవాళు ,, పాపన్న గౌడ్ ను మాత్రం ఒక్క కులానికే పరిమితం చేసిన్రు మనం పట్టించుకోకున్నా గుర్తించి గౌరవించకున్నా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న గౌడ్ చరిత్రపై అధ్యయనం చేసి ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా ది సోషల్ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్ వంటి పుస్తకాలలో ఆయన ఫోటోతో సహా వివరాలను ప్రచురించింది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు మనమందరం అనుగుణంగా ఉంటూ తెలంగాణ ప్రాంతంలో బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

◆ కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద ఏర్పాటు ◆ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా..






**బెల్లంపల్లి, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని వ్యవస్థాపకులు డాక్టర్ శంకర్-రాజేశ్వరి తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

**వరుసగా ఐదో ఏడాది..**బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో కూడా పెద్ద ఎత్తున అన్నదానం చేస్తున్నారు. అలాగే పేదలకు దుప్పట్ల పంపిణీ, స్వెట్టర్ల పంపిణీ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగంగానే ప్రతి సంవత్సరం కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది వేసవి వచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద వరుసగా ఐదవ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి, మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు పోతరాజుల తిరుపతి,కాడపాక మహేందర్, తవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్, మహర్షిత్, బిందు, శ్రావణి, శ్రీనిధి, శ్యామ్, అనిల్ భక్తులు, ప్రయాణికులు, బాటసారులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ రాజర్షి షా • జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్







**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) :** మహనీయుల జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, సంఘ నాయకులకు సూచించారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిం చిన డా,,బాబూ జగ్జీవన్ రాం, డా,అంబేద్కర్ జయంతి వే డుకలకు సంబంధించి సన్నా హక సమావేశం లో జిల్లా కలె క్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ తో కలసి పాల్గొ న్నారు. ఈ నెల ఏప్రిల్ 5 వ తేదీన బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి, ఎప్రిల్ 14 న 134 వ అంబేద్కర్ జయం తి నీ పురస్కరించుకొని బుధ వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అధికారులు, సంఘా ల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5 న బాబు జగ్జీ వన్‌రామ్ 118వ జయంతి,14 న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 13 4 వ జయంతిని జిల్లాలో ఘ నంగా నిర్వహించాలని , అం దుకు సంబంధిత శాఖల అధి కారులు మున్సిపల్, పంచా యితి , విద్యుత్, తదితర ఆ న్ని ఏర్పాట్లు చేయాలని అన్నా రు. పోలీస్ శాఖ తరుపున గట్టి బందోబస్తు ను ఏర్పాటు చే యాలని, బెల్ట్ షాపులను మూ సివేయించాలని సూచిం చా రు. వివిధ సంఘాల అభి ప్రా యాల మేరకు సలహాలు, సూ చనల ప్రకారం జయంతి కార్య క్రమాలు ప్రభుత్వ పరంగా అ న్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందనీ, మహనీయుల చరిత్ర ను భావితరాలకు తెలియజేసే విధంగా పాఠశాల స్థాయి నుం చి విద్యార్థులకు పోటీలు నిర్వ హించి బహుమతులు అందజే యడం జరుగుతుందని అందు కు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎస్టియు భవన్‌లో జయంతి వేడు కల నిర్వహించనున్న సంద ర్భంగా వసతులు, భోజన సౌ కర్యం, మజ్జిగ , తదితర సదు పా యాలకు సంబంధించి ఏ ర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, డిఎస్ సిఓ సునీత, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా వాసికి గురుదేవోభవ అవార్డ్




**బోథ్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** ఉత్తమ బోధన, వృత్తిపరమైన సాధన, సామాజిక అంశాల అవగాహన అనే అంశాలపై విశేషంగా కృషి చేసిన వారికి అమరావతి ఎడ్యుహబ్ గుంటూరు వారు ఇచ్చే ఉత్తమ అధ్యాపక అవార్డులకు గాను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల నుండి మొత్తం 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. వీరిలో ఆదిలాబాద్ జిల్లా నుండి జైనథ్ మాడల్ స్కూల్ లో పిజిటి వృక్ష శాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న గోస్కుల సత్యనారాయణ ఒకరు కలరు. ఈ అవార్డులను బుధవారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి, అమరావతి ఎడ్యుహబ్ ఫౌండర్ లక్ష్మణ్ రావు చేతుల మీదుగా సత్యనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అవార్డ్ కు తనను ఎంపిక చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డ్ నాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. కాగా జిల్లా నుండి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన సత్యనారాయణను సహచర అధ్యాపకులతో పాటు మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## భార్య, అత్తను కొట్టిన కేసులో వ్యక్తి అరెస్టు

– సత్ప్రవర్తనతో మెలగాలి– రౌడిల్లా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

– తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి) :** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య అత్తనూ గాయపరిచిన కేసులో వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చులాపూర్ గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దాగం మల్లేష్ 38 సంవత్సరాలు అనే వ్యక్తి మద్యం మత్తులో భార్య అత్తను గాయపరిచినందుకు మల్లేష్ ను అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం తేదీ 16.03.25 రోజు సాయంత్రం 5 గంటలకు దాగం మల్లేష్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడుతుండగా భార్య లావణ్య అత్త రాజు అడ్డుపడగా వారిని కట్టిరి గరిటతో వారి తలపై బలంగా కొట్టి గాయపరచడం జరిగింది. వారి ఫిర్యాధు మేరకు కేస్ నమోదు చేసి మల్లేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలు పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని రౌడీలగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంబించినా ఎమ్మెల్సి దండే విఠల్...



**బెజ్జూర్ ఎప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** మండలంలోని సలగుపల్లి, బెజ్జూరు, కృష్ణ పెల్లి గ్రామాల్లో సన్నబియ్యం కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ బుధవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, త్వరలో అందజేస్తామని తెలిపారు. సన్న వడ్ల కొనుగోలు చేసి, సన్న రకం బియ్యానికి బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. సన్న బియ్యాన్ని రేషన్ కార్డుదారులు అమ్ముకోవద్దని తెలిపారు. సన్న రకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భూమేష్ మాట్లాడారు. బెజ్జూర్ మండ లంలో 27 వేల మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. 13000 క్వింటాళ్లు ప్రతినెల రేషన్ కార్డుదారులకు బియ్యం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జూరు మాజీ జెడ్పిటిసి పుష్పలత, బెజ్జూర్ సింగల్ విండో చైర్మన్ ఓం ప్రకాష్, పిసిసి మెంబర్ హర్షద్ హుస్సేన్, బెజ్జూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీ వర్ధన్, బెజ్జూర్ వ్యవసాయ అధికారి నాగరాజు, బెజ్జూర్ మాజీ సర్పంచులు జెగ్గా గౌడ్, పెద్దల సుగుణ, విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నాహీర్ అలీ, సురేష్ గౌడ్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సభవత్ మోతిలాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దుర్గం రాజేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలు దేరిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, ప్రజా జ్యోతి :** హైదరాబాద్ లోని హెచ్ సీ యూ భూములను కాపాడా లని కోరుతూ బిజెపి ప్రజా ప్రతి నిధుల బృందం ఢిల్లీకి వెళ్లారు. అందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ముధో ల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ ఢిల్లీకి పయనమాయ్యా రు. హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీకి చెందిన 400 ఎకరా ల పచ్చటి అడవి భూమిని తె లంగాణలోని కాంగ్రెస్ ప్రభు త్వం అన్యాక్రాంతం చేస్తున్నద ని, ఈ భూమిలో అరుదైన రా ళ్లు, జింకలు, నెమళు ,, నక్షత్ర తాబేళ్లు, సరీసృపాలకు ప్రాణా ధారమైన చెరువులు ఉన్నాయ ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. సుప్రీం కోర్టు తీ ర్పును, పర్యావరణ నిబంధన లను ఉల్లంఘిస్తూ చెట్లను, గు ట్టలను కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్ర భుత్వ అక్రమ చర్యలను అడ్డు కోవడానికి తెలంగాణ భవన్ ముందు ఆందోళన చేపడతా మన్నారు. అనంతరం కేంద్ర మంత్రులను కలువ నున్నట్లు చెప్పారు.

## యాదాద్రి జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి

### జిల్లా కలెక్టర్ భవనంలో పాపన్న జయంతి వేడుకలు

ఆలేరు, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మరియు గౌడ సంఘాల నాయకుడు పంజాల జైహింద్ గౌడ్ సర్వాయి



పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొఘల్ పాలకుల వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన విప్లవ వీరుడు అని ప్రశంసించారు. జైహింద్ గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, చట్టసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దూదల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రవికుమార్ గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్ సహా గౌడ సంఘాల అనేక మంది నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 315వ వర్ధంతి

ఆలేరు, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 315వ వర్ధంతి బుధవారం ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్



సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆలేరు పట్టణ అధ్యక్షుడు నంద గంగేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, టౌన్ ప్రధాన కార్యదర్శి కల్లెం రాజు గౌడ్, బైరి మహేందర్ గౌడ్, సృజన్ గౌడ్, ఎలుగల వెంకటేష్, మోర్చా నాయకుడు జన్నె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల కోసం విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా

మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):
నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్





శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవా బృందం ఏర్పడి 'నల్లమల అడవుల్లో ఒక రోజు ' కార్యక్రమంలో భాగంగా బుధవారం కొల్లం చెంచు పెంటకు చేరుకుంది. అమ్రాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని, విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చినవిద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి దాదాపు రూ, 5,000 పైగా విలువైన వంటకు సంబంధించిన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు. చెంచుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఎంత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కల శెట్టి కృష్ణ, కుక్కల సతీష్, రాజశేఖర్,కుసుమ విజయ, రాధిక, అరుణ్ కుమార్, గడేరాజు వెంకటేష్, సర్వేశ్వర్, అశోక్, భాస్కర్, అరుణ్ కుమార్, కుసుమ విజయ, గూడూరు శ్రీలత, రామ కృష్ణ, గుడిసెల ప్రభాకర్, నాగరాజు, కోటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్



రాజపేట, ఎప్రిల్ 2(ప్రజా జ్యోతి)
యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి, దండబోయిన గణేష్ యాదవ్ లు ధృవీకరణ పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పెంట రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి, నూతన అధ్యక్షులు సూదగాని శ్రీహరి, ఐరెని కృష్ణ , కోన్నె వేంకటేశం, దండబోయిన గణేష్ యాదవ్, బి.రేణుక, శారసి సంతోష , బొందుగుల నవిత,కె.కనకరాజు, గొట్టిపాముల సాయికృష్ణ,ఎర్రగుంట కిరణ్, దప్పు వీరాస్వామిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ చేయాలి

- సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు
- చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలి
- రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం
- ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన
- పలు చోట్ల సన్న బియ్యం పంపిణీ ప్రారంభం
- ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కలెక్టర్

నల్గొండ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):
పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, కొత్త రేషన్ కార్డులకు మీ -సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. చనిపోయిన వారి పేర్లను తామె స్వచ్ఛందంగా రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు





ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహకరించాలని అన్నారు. ఇందుకుగాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని ,సన్న ధాన్యం ఉత్పాదన తక్కువ, నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320 /- చెల్లిస్తూ.. 500/- రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం ,హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు. దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ, కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దారును ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని ,ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/- రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ తదితరులు ఉన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎం ఎల్ ఏ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీచేశారు.

## సన్న బియ్యం అందించడం చారిత్రాత్మకం

### నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):
ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం





రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.అదేవిధంగా బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో నందికొండవారిగూడెం, సోమవారిగూడెం,ముప్పారం గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రజలందరికీ మేలు జరిగేలా ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంపెల్లి చిరంజీవి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెరపాటి శంకరయ్య, జూలకంటి జైపాల్ రెడ్డి ,నందికొండ లింగారెడ్డి , చర్కశంకర్ , ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్ ,మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి, సోమారిగూడెం గ్రామ శాఖా అధ్యక్షుడు చెరక శ్రీను ,జానయ్య ,ఈశ్వర్ ,సత్తిరెడ్డి ,రమేష్ , డీలర్లు పండ్ల శివ, డీలర్ చంద్రకళ ,బస్సప్ప, సింగం నాగయ్య,బోడ సైదులు, పల్లె బోయిన రామలింగయ్య, కొండేటి శంకర్, రాజు,చెరకు సంధ్య,చంద్రకళ,బరపటి మల్లమ్మ, సింగం లక్ష్మమ్మ, మారెమ్మ,బుర్రి లక్ష్మమ్మ, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు లో కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న 18వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

ఆలేరు, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి):
రైతు కూలీ ఉద్యమంలో దున్నే వారికే భూమి నినాదంతో పోరాటం చేసిన కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న 18వ వర్ధంతి కార్యక్రమం పురస్కరించడానికి బుధవారం ఆలేరు మండలం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆలేరు సబ్ డివిజన్ నాయకులు కామ్రేడ్ ఇరగ దిండ్ల రాములు, ఇరగ దిండ్ల వెంకటేష్ బస్టాండ్ సెంటర్‌లో జెండా దిమ్మెపై జెండాలను ఎగురవేశారు.

అనంతరం స్మారక స్థూపం వద్ద పార్టీ నాయకులు, ఏఐకేఎంఎస్ సభ్యులు ఫోటోకు పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూకామ్రేడ్ బిక్షమన్న రైతాంగ, ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి, విప్లవోద్యమాన్ని ముందుకు నడిపించిన నేత అని కొనియాడారు.ప్రస్తుతం దేశంలో మోడీ బీజేపీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ, విప్లవకారులపై దాడులు చేస్తున్నది అని ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మేందుకు యత్నిస్తోందని, విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యతిరేకిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్. సీత, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, తలారి వెంకటేష్, కొమ్మిడి గోపాలరెడ్డి, గోవింద్ పరమేశ్, వంగాల నరసింహారెడ్డి, కర్రె స్వామి, కుర్రి మార్కండేయ, శికిలం కుమారస్వామి, వంగాల నర్సింహారెడ్డి, యెలగందుల సిద్దులు, సుంచు రాములు, వంగాల మధుసూదన్ రెడ్డి, మామిడాల ప్రవీణ్, ఆర్. ఉదయ్, మామిడాల మహేష్, యాదగిరి, చీరబోయిన బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి ఆలయాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల ప్రత్యేక పూజలు

దామరచర్ల, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):
మండలం లోని ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని దేవాలయాలలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్న బియ్యం పంపిణీకి నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ముందుగా వాడపల్లి నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి వాడపల్లి చేరుకున్న వారికి ఆలయ కమిటీ సాదర స్వాగతం పలికారు. అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్, బ్రదర్స్ పాల్గొన్నారు.



## తెలంగాణ జర్నలిస్టు సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):
తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ జేఏసీనాయకులు అంజన్న పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్మాట్లాడారు. గత ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు



ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్డ్స్ హెల్త్ కార్డ్స్ ఇంటి స్థలాలు వంటి హామీలను నెరవేర్చలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులనుపట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాజేందర్ ప్రసాద్,ఉద్యమ కారుల జేఏసీ నాయకులు పెద్ద యాదగిరి, బాబన్న,శంకర్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి ఏర్పాట్ల కోసం కమిషనర్ కు వినతి

భువనగిరి,ఏప్రిల్ 2ప్రజాజ్యోతి
ఈ నెల 6 న శ్రీ రామ నవమి సందర్భంగా భువనగిరి పట్టణంలో శ్రీ సీత రాము ల కళ్యాణం జరిగే ప్రతి ఆలయం వద్ద మరియు కళ్యాణం నిర్వహించే



ప్రతి చోట పురపాలక సంఘం తరపున మంచి నీటి సౌకర్యం విద్యుత్ దీపాలు,శానిటేషన్ తదితర ఏర్పాట్లు చేయాలని గణేశ్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో పురపాలక కమిషనర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అంగరంగ వైభవంగా,జరిగే ధర్మప్రభువు శ్రీ రామచంద్రుని కళ్యాణ మహోత్సవం బ్రహ్మాండంగా జరుపుకునేందుకు సహకరిం చాలని కోరారు.ఇట్టి కార్యక్రమములో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం బ్రాహ్మణ,సంఘం కార్యదర్శి కప్పగంతుల ప్రవీణ్ శర్మ నామోజు రాజు కురేళ్ల రామాచారి,హిరేకర్ నాగరాజు కుంచం రాజు,కళ్యా నాగరాజు తాడూరి,రాజు వినయ్ భరత్ భాషాపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బైరాపూర్ గ్రామంలో హనుమాన్ స్వాములకు మండల బిక్ష ఏర్పాటు



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ బీర్కూర్దఏప్రిల్ 02 అంగీర్గ పద్మ,దుబాయ్ విట్టల్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో మండల బిక్ష ఏర్పాటు బీర్కూర్ : మండలం బైరాపూర్ గ్రామంలో విట్టళేశ్వర ఆలయంలో బుధవారం అంగీర్గ పద్మ,దుబాయ్ విట్టల్ గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు అంగీర్గ సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలదార స్వాములకు మండల బిక్ష బుధవారం నాడు ఏర్పాటు చేశారు.అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం,హనుమాన్ మాలదారులు పూజా కార్యక్రమం నిర్వహించి ఆంజనేయ స్వామి వారికీ నైవేద్యం సమర్పించి బిక్షనూ స్వీకరించారు.బిక్ష అనంతరం స్వాములకూ పండ్ల పంపిణి చేశారు.కుటుంబ సభ్యులకూ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హనుమాన్ స్వాములు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజంపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



రాజంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రకటించిన సన్నబియ్యం పంపిణీ పథకం బుధవారం నుంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలులోకి వచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ పథకం ద్వారా సన్నబియ్యం అందజేస్తున్నట్లు టౌన్ ప్రెసిడెంట్ బెస్త చంద్రన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సహకార సంఘం చైర్మన్ బాలాజీ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మొహమ్మద్ అలీ, మండల యూనియన్ అధ్యక్షుడు జమీల్, గ్రామ ఉపాధ్యక్షులు బోయిని రమేష్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అందాల సురేష్, సహకార సంఘం డైరెక్టర్ సాయిబాబా, యువజన విభాగం మాజీ అధ్యక్షుడు షాదుల్, మైనార్టీ నాయకులు రహమత్, మైనార్టీ అధ్యక్షుడు షాదుల్, పుట్ట గణేష్, అల్తాఫ్ హుస్సేన్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు దొబ్బల భీమయ్య, కన్వీనర్ దొబ్బల దుర్గం, డీలర్ నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా ఈ పథకం అమలు ఒక కీలక ముందడుగని నేతలు పేర్కొన్నారు. పేదలకు సహాయంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రభుత్వం నిష్కళంకంగా ఈ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణపై గ్రామస్థుల నిరాహార దీక్ష

### - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



రాజంపేట ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురయ్యాయని ఆరోపిస్తూ స్థానిక గ్రామస్థులు బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. గత ప్రభుత్వం అండతో కొందరు వ్యక్తులు ఈ భూములను కబ్జా చేశారని, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి మరియు రాజేశ్వర గుడికి చెందిన భూములు కూడా ఆక్రమణకు గురయ్యాయని ఆందోళనకారులు ఆరోపించారు. ఈ సంఘటన అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ఈ భూములు మా గ్రామ సంపద, వీటిని కాపాడుకోవడం మా బాధ్యత. గత ప్రభుత్వం అండతో కొందరు వ్యక్తులు ఈ భూములను కబ్జా చేశారని, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి మరియు రాజేశ్వర గుడికి చెందిన భూములు కూడా ఆక్రమణకు గురయ్యాయని ఆందోళనకారులు ఆరోపించారు. ఈ సంఘటన అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ఈ భూములు మా గ్రామ సంపద, వీటిని కాపాడుకోవడం మా బాధ్యత. అక్రమ ఆక్రమణలు జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. న్యాయం జరిగే వరకు మా నిరాహార దీక్ష కొనసాగుతుంది, అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో కులాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. రాజంపేట ప్రధాన చౌరస్తాలో జరిగిన ఈ నిరసన దీక్ష సమాచారం సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చేయబడడంతో సమస్య మరింత దృష్టిలోకి వచ్చింది.స్థానికంగా ఈ సమస్య గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉన్నప్పటికీ, అధికారుల నుంచి ఎటువంటి స్పష్టమైన చర్యలు లేకపోవడంతో గ్రామస్థులు నిరసన బాట పట్టారు. క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలి. హామీలతో సరిపెట్టే రోజులు పోయాయి, అని ఆందోళనకారులు హెచ్చరించారు. ఈ సంఘటనతో రాజంపేటలో ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.అధికారులకు విజ్ఞప్తి: గ్రామస్థులు ఈ ఆక్రమణలపై విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని, పారదర్శకంగా వ్యవహరించాలని ప్రజలు ఆశిస్తున్నారు. మరిన్ని వివరాల కోసం అధికారిక స్పష్టత కోసం ఎదురుచూడాల్సి ఉంది.

## హెచ్‌సీయూ భూముల నుండి బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలి

### - విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి తక్షణమే బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలని,విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. ఎం.సుధాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో అనేక రకాల వృక్షాలకు జంతువులకు పర్యావరణానికి నిలయంగా ఉన్న భూముల్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదన్నారు. పండగ సెలవురోజు,అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్లతో పర్యావరణ విధ్వాంసానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ విధ్వంస కాండను నిరసించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి,జైలుకు పంపడం అన్యాయమన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని ఖండిస్తున్నామన్నారు. ఒకవైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ సంస్కృతిని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ,తాను అధికారంలో ఉన్న రాష్ట్రంలో అదే బుల్డోజర్ పద్ధతులను పాటించడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేషజాలకు పోకుండా,హెచ్సీయూ విద్యార్థులతో విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి తగు పరిష్కారం రూపొందించాలన్నారు. తక్షణమే చెట్ల తొలగింపు ప్రక్రియను ఆపేసి,విద్యార్థులపై నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో విద్యార్థులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా,టియుసిఐ జిల్లా నాయకుడు ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూముల అమ్మకాల పై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

### - ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో గిరిరాజ్ డిగ్రీ కాలేజ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిన్న యూనివర్సిటీలో భూములను చదును చేస్తున్న జెసిబిల అడ్డుకోవడానికి భూములను రక్షించుకోవడానికి వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఇష్టానుసారంగా వారిని అరెస్ట్ చేయడం సరికాదని,ప్రజా పాలనలో విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాలపై మొండిపట్టుకు పోకుండా యూనివర్సిటీలో ఉన్నతమైన ప్రమాణాలు, పరిశోధనలతో, నాణ్యమైన విద్యతో దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ప్రత్యేకమైన గుర్తింపు పొందని, భవిష్యత్తులో మరిన్ని రీసెర్చ్ సెంటర్లు, ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల భూమి అవసరం ఉంటుందని, యూనివర్సిటీ భూముల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యశాఖ పెట్టుకుని ఇలా యూనివర్సిటీ భూములు అమ్మడం సిగ్గు చేటని అన్నారు. భూములు అమ్మడానికే రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్నాడని,ప్రభుత్వ ఏడో గ్యారెంటీ యూనివర్సిటీ భూమి అమ్మడమేనా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పి విద్యార్థులు ఉండే యూనివర్సిటీలో వందలాది పోలీసులతో పాలన చేయడం దుర్మార్గమని, ఇది ప్రజా పాలన కదాని పోలీసుల పాలనగా మారిందని, వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాల నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ,నాయకులు వంశీ, శివాజీ, రమేష్, తేజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో ప్రపంచ ఆటిజం దినోత్సవంపై అవగాహన



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నగరంలోని మారుతినగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆర్టిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో ఏ కారణాల వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా ఆటిజం పిల్లలు అధికంగా ఫోన్ వాడడం వల్ల,జన్యుపరమైన లోపాల వల్ల ,తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల,పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదన్నారు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లిదండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టీన్,స్టీవ్ జాబ్స్,ఎలాన్ మాస్క్,అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆటిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారని, ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా వీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో ఘనంగా హనుమాన్ సామూహిక మహా మండల పడిపూజ




ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 02 పిట్లం మండలంలోని ధర్మారం గ్రామంలో బుధవారం నాడు గురు స్వాములు నాగభూషణం స్వామి, సంగ్రామ్ స్వామి,రాజేశ్వర్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాముల సామూహిక మహా మండల పడిపూజ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ధర్మారం హనుమాన్ దీక్ష స్వాములు గ్రామ ప్రజలు ధర్మారం చౌరస్తా వద్ద వీరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చౌరస్తా నుండి ధర్మారం గ్రామం వరకు బైక్ ర్యాలీతో వెళ్లారు. గ్రామంలో మహిళలు హారతులతో వీరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వీధుల గుండా భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించారు . హనుమాన్ సామూహిక మహా మండల దీక్ష కార్యక్రమంలో భజనలు , భక్తి పాతాలు ఆకట్టుకున్నాయి . జుక్కల్ నియోజకవర్గంలోని హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని హనుమాన్ నామస్మరణ చేశారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు భక్తి పాటలతో అంగరంగ వైభవంగా సాగింది . ఈ సందర్భంగా నాగభూషణం స్వామీజీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని , భగవంతుని నామస్మరణతోనే అంతా శుభం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బీసీల పోరుగర్జనలో నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నినదించిన మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో ఢిల్లీలో బుధవారం చేపట్టిన బీసీల పోరు గర్జన లో నిజామాబాద్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన పేరుతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, కరిపె రవీందర్, చంద్రమోహన్, శ్రీలత, చంద్రకాంత్, సిరివేణు, సంతోష్, వాల్మీకి నరేష్, మురళి, అజయ్, వాసం జయ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాప్ యజమానికి కత్తితో బెదిరించిన వ్యక్తి రిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: వైన్ షాపునకు వెళ్లి కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. గతనెల 31వ తేదీన బోధన్ రోడ్డులో ఉన్న దుర్గా వైన్స్ కు షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి వెళ్లి మద్యం విక్రయిస్తున్న సతీశ్ రెడ్డి, నాగరాజును బెదిరించాడు. డబ్బులు ఇస్తారా? లేదా అంటూ వైన్ షాపు నిర్వాహకులతోపాటు అక్కడికి మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని కూడా అల్తాఫ్ కత్తితో బెదిరించాడు. పసునూరి విశ్వక్ కాంత్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అల్తాఫ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ హెచ్ వో తెలిపారు.



## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం



మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 2. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని బుధవారం గజ్జనాయక్ తండా గ్రామం లో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణి చేసిన మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, మాచారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావుల ప్రభాకర్, మండల మైనార్టీ అధ్యక్షులు అస్లాం,గజ్జనాయక్ తండా గ్రామ అధ్యక్షుడు భూక్య, బన్సీలాల్ నాయక్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ , నునావత్ గణేష్ నాయక్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల రాజు, గ్రామ యూత్ ప్రెసిడెంట్ గుడ్ల నరేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ భూక్య సీతారాం రాథోడ్, గ్రామ సీనియర్ నాయకులు రాములు నాయక్,శంకర్ నాయక్, గణేష్, తోకల భాస్కర్, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి): మండంలంలో పదో తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసాయి. మార్చి 21 ప్రారంభమైన పరీక్షలు బుధవారం జరిగిన సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి. విద్యాధికారుల ఆదేశాలతో మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి 380 మంది విద్యార్థులు పరీక్షలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు బుధవారంతో విజయవంతంగా ముగిశాయి. చివరి రోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్ష హాజరయ్యారు. రెండు పరీక్ష కేంద్రాలలో కలిపి 380 మంది పరీక్షలు రాశారు.పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతల కొడుతు పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చారు.హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు ఇంటి బాట పట్టారు. తల్లిదండ్రుల వద్ద తమ సంతోషాన్ని వెల్లబుచ్చారు.

## ప్రభుత్వ భూములన్నీ ప్రజల భూములే..

జగదేవపూర్: ఏప్రిల్02(ప్రజాజ్యోతి)



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పైన మాట్లాడిన డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క మాటలను వెనక్కి తీసుకోవాలని బిఎస్పి జిల్లా నవీన్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డా"బాబా సాహెబ్ అంబెద్కర్ నుండి మాన్యవార్ కాన్సిరాం వరకు పోరాట నినాదం ప్రభుత్వం దగ్గర ఉన్న భూములు ఆస్తులు అన్ని బహుజన శ్రామిక వర్గాలకు చెందిన పేద పీడిత ప్రజలవేనని తెలిపారు. ప్రభుత్వం అంటే ఎదో కార్పొరేట్ వ్యవస్థ కాదు అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతున్న ఎంతో మంది బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులను అక్కడ ఉన్న 400ఎకరాల ప్రకృతిని నాశనం చేస్తే రాబోయే తరాలకు ద్రోహం చేసిన వాళ్లుగా చరిత్రలో మిగిలిపోతారు. గత ప్రభుత్వం కూడా ఇలాగే ఉస్మానియా యూనివర్సిటీ భూములను లాక్కునే ప్రయత్నం చేసి అధికారానికి దూరమైందన్నారు. 400ఎకరాల యూనివర్సిటీ భూముల విషయంలో ఎన్ని వివాదాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మౌనం వెనకాల డిప్యూటీ సీఎం ముందుకు రావడానికి కారణం రాజకీయ చదరంగంలో భాగమేనని అన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి

### – ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

జగదేవపూర్: ఏప్రిల్02(ప్రజాజ్యోతి):

ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. బుధవారం





జగదేవపూర్ మండల ఆర్యవైశ్య నూతనంగా కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఎస్వీ ఫంక్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాజకీయంగా ఆర్థికంగా రాణించాలని కోరారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని పేర్కొన్నారు. నూతన మండల కమిటీ సామాజిక కార్యక్రమాలలో ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుబ్బ శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షుడు చిగుల్లపల్లి వెంకటేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు అమర నాగజ్యోతి, యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణ, సేవాదళ్ విభాగం అధ్యక్షుడు రాచర్ల లక్ష్మణ్, చంద్రశేఖర్, సత్యం, మహేందర్, వెంకటేశ్, కిరణ్, రంగయ్య, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు నిరుపేదలకు సహాయం చేస్తా

### –మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్

రాయపోల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

ఊపిరి ఉన్నంత వరకు నిరుపేద ప్రజలకు సహాయం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు.బుధవారం ఇటీవల మరణించిన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన షాదుల్ల, తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన అబ్దుల్లా కుటుంబాలను పరామర్శించి





నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో పదవి ఉన్నా లేకున్నా ప్రజా జీవితంలో నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటేనే సంతోషంగా ఉ ంటుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు. ఆత్మహత్యల వల్ల వాళ్ళ కుటుంబాలు అగం అయితయని ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరం. కాబట్టి ఎవ్వరు కూడా మనోధైర్యం చెదిరిపోకుండా ధైర్యంతో సంసారంలో ఒడిదుడుకులు ఎదుర్కొని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. నా జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి,నాయకులు ఇప్ప దయాకర్, చింతకింది మంజూరు, ఇషక్, యూసఫ్, పరశురాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీట్ సాధించిన కేరళ స్కూల్ విద్యార్థి

హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళ హై స్కూల్ కు చెందిన 5 వ తరగతి విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ హాల్ టికెట్ నెంబర్ 3589121 ఆరో తరగతిలో ప్రవేశానికి గాను చొప్ప దండి నవోదయ పాఠశాలలో సీటు సాధించడం జరిగిందని పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అడ్మిషన్ కొరకు పరీక్ష 18%ఫ్ర% జనవరి 2025 జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లే శైలేందర్ ఉ పాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేష్ తల్లిదండ్రులు అరుణ్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించారు.

# రిజర్వేషన్లు ఎత్తివేయడానికి కేంద్రం కుట్ర

-దళిత,బహుజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-దళితులకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయింపు

-హిందుత్వ ముసుగులో బిజెపి రాజకీయం

-ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

జగదేవపూర్: ఏప్రిల్02(ప్రజాజ్యోతి)

రిజర్వేషన్లను ఎత్తివేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామ గ్రామాన తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉండాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని నిర్మల్ నగర్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బడుగులకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. దళిత బడుగులను ఆదుకోవడానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, అసైన్డ్ భూములు, ఎద్దుల బండ్లు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దళితుడుని జాతీయ అధ్యక్షుడిగా యమించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని తెలిపారు.

పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన మోడీని దళిత సమాజం క్షమించదని పేర్కొన్నారు. రాజ్యాంగం ను పరిరక్షించుకోవడంతోపాటు, దేశంలో రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సున్నితమైన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. హిందుత్వ ఎజెండాను ముందు పెట్టి దేవుడిని జెండాలో పెట్టి బిజెపి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితులను ఆదుకుంటామని చెప్పారు.వందలాది ప్రైవేట్ యూనివర్సిటీ లు తీసుకువచ్చి పేదలను గత ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ చదువులకు దూరం చేశారని మండిపడ్డారు. నేడు చదువు వ్యాపారంగా



మారిందని దుయ్యబట్టారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా విద్యను అందించే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పేదలను ఆదుకోవడానికి సన్న బియ్యం, త్వరలో పెన్షన్ ల పెంపుదల, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యువకులు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా సబ్సిడీపై రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మహేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ధర్మారం మల్లేశం, బత్తుల క్రాంతి, అజీజ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 02:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక పథకమని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్



రావు తెలిపారు.మంగళవారం హవేలీఘన్ పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ సింధూ రేణుక, జిల్లా సివిల్ సప్లై అధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనస భ్యులు మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గంలో 72, వేలమందికి సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదారులు అందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించా మన్నారు. ఈ సన్న బియ్యం పథకం ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 06 కేజీలు చొప్పున అందిస్తున్నట్లు వివరించారు. నాణ్యమైన గుణాత్మక విద్య ఆనందించాలని ఉద్దేశంతో గన్ పూర్ మండల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వం, ఏర్పడిన సంవత్సర కాలంలోనే 30 వేల కోట్ల రూపాయలతో రైతు బీమా రైతు భరోసా అందించినట్లు తెలిపారు. మెదక్ నియోజకవర్గాన్ని. అభివృద్ధి, సంక్షేమాన్ని భవిష్యత్తులో ఇంకా అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు భరోసా

### –మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్

రాయపోల్‌హాపేప్రిల్ 2 ప్రజా జ్యోతి:

పేద ప్రజలు మూడు పూటలా కడుపునిండా సన్న బియ్యంతో భోజనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో సన్న బియ్యం



పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఏప్రిల్ మాసం నుంచి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం కొంతమంది తినకుండా విక్రయిస్తున్నారని, పేద ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని ఉద్దేశంతో ప్రభుత్వం వాటికి బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రకాష్, డీలర్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు సత్తిగారి కిష్టారెడ్డి, జనార్దన్ రెడ్డి, దేశమంత రెడ్డి, ప్రశాంత్, రాములు, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం

### సన్నబియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు.సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా



పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో కలెక్టర్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి స్వయంగా ఆయన చేతుల మీదుగా బియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు.కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయ అని ఆరా తీశారు.స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా 520 రేషన్ షాపులలో 2.13వేల రేషన్ కార్డులు,సుమారు 7లక్షల మంది (బెనిఫిషర్స్)వినియోగదారు ఇప్పటివరకు అందినట్టుగా ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.సన్న బియ్యం పంపిణీలో జాప్యానికి





తావు లేకుండా సకాలంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించాలి.రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ మహిపాల్,తాసిల్దార్ శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 02:

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు.



సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అందరికి ఆహార భద్రత దేశంలోనే చారిత్రత్మక నిర్ణయం

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మొగడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామం, న్యాల్కల్ మండలం దప్పూర్ గ్రామం, కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం కేంద్రాలల్లో రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే సంక్షేమ ప్రభుత్వమని, కోటీశ్వరుని కుటుంబమే కాకుండా, ఒక సామాన్యుడు బడుగు బలహీన వర్గాల ప్రజలు కూడా సన్న బియ్యం పంపిణీ చేసి వారి ఆకలి తీర్చా లని కోరికతో ఈ మహోన్నతమైన టువంటి ప్రతిష్టాత్మకమైన కార్య క్రమం ప్రారంభించారని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్ రెడ్డి, మండల తహశీల్దార్లు, ఎంపిడివో లు, సిడిసి చైర్మన్ ముబీన్, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగా రెడ్డి,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ యం.పి.పి.గుండా రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రాందాస్, మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ వైస్ యం.పి.పి లు వి.రాములు,షాకీర్ అలీ,కోహీర్ టౌ న్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంషీర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, న్యాల్కల్ %ం% కోహీర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,ముజామిల్, శ్రీనివాస్ రెడ్డి,హర్షద్ పటేల్,జమిలాలోద్దిన్, కోహీర్ ఎస్సి సెల్ అధ్యక్షుడు అనిల్, అక్బర్, గోవర్ధన్ రెడ్డి, గాబ్రేల్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ గ్రామములో నో సిగ్నల్స్

–సెల్ ఫోన్లతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు



**తాండూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ ఈ గ్రామంలో మాత్రం నో సిగ్నల్స్ తో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. తాండూర్ మండలం ఉదండాపూర్ గ్రామంలో ఇంటికో సెల్ ఫోన్ వాడుతున్నప్పటికీ సిగ్నల్స్ అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామానికి చెందిన ప్రజలు చెప్తున్నారు. ఏ విధమైన సమాచారం రావాలన్న కూడ ఎంతో ఇబ్బంది పడక తప్పడం లేదంటున్నారు. అత్యధిక పరిజ్ఞానం కల్గిన నేటి రోజుల్లో కూడ మా గ్రామం మాత్రం సెల్ ఫోన్ నెట్వర్క్ సమస్యతో సతమతమవుతున్నామని చెప్తున్నారు. అనేక విధాలుగా ప్రయత్నం చేయడం కోసం ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్, జియో ఏ కంపెనీకి చెందిన సిమ్ కార్డులు వాడిన కూడ ఫలితం లేదని వాపోతున్నారు. ప్రతి నెల చేసుకునే రీఛార్జిల డబ్బులతో కంపెనీలు లబ్ధి పొందుతున్నాయి కానీ ఆ సమస్య నుండి బయట పడడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రోజు సెల్ఫోన్ సిగ్నల్స్ రాకపోవడంతో సెల్ఫోన్లను పైకెత్తి నిరసన తెలుపుతున్న దృశ్యం కనిపిస్తుంది. బంధువులు ఇతర ప్రాంతాలలో నివాసముండే కుటుంబ సభ్యులు తగిన సమాచారం అందకపోవడంతో ఎంతోమంది ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని చెప్తున్నారు. సమాచారా లోపంతోనే ఇంకెన్నాళ్లు ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని గ్రామానికి చెందిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ అవకాశాలతో ఇతర ఏ సమస్యపై అవసరాలు వచ్చిన సమీపంలోని పట్టణానికి వెళ్లక తప్పడం లేదంటూ చెప్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన బంధువులతో సెల్ఫోన్లో మాట్లాడాలంటే మేడలు ఎక్కాలని చెబుతున్నారు.

## షాబాద్ మండలం మన్మర్రి ఎలుగొండ నర్సింలుకి కెనరా బ్యాంకులో క్యాషియర్‌గా ప్రమోషన్

– ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఎలుగొండ నర్సింలు



**షాబాద్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) :** మర్యాద పూర్వకంగా తన నివాసంలో కలిసి శాలువ కప్పి సన్మానించి స్వీట్ తినిపించిన మన్మర్రి గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు. కెనరా బ్యాంకులో క్లర్క్ పోస్ట్ నుండి, క్యాషియర్ గా ప్రమోషన్ పొందిన ఎలుగొండ నర్సింలు ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, అడ్వకేట్ నర్సింలు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ డిప్యూటీ సర్పంచ్ చెంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ తదితరులు...

## విజయ్ దుర్గ భవాని అమ్మవారి బోనాల పండుగలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):** విజయ దుర్గా భవాని అమ్మావారి వార్షిక బోనాల మహోత్సవంలో మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. బుధవారం ఆదర్శ్ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా భవాని అమ్మావారి వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్–వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీర్వాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ...ఈ పవిత్రమైన బోనాల మహోత్సవ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదాలు పొందడం మాకు గర్వకారణం.అమ్మవారి కృప వల్ల ప్రజలందరికీ సుఖం, సంపద,ఆరోగ్యం కలుగుతుందని కోరుకుంటున్నాము.ఈ మహోత్సవం సందర్భంగా ఏ ఒక్కరికీ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని, అందరూ సుఖశాంతులతో జాతర ఆస్వాదించాలని మా కోరిక.ఈ కార్యక్రమంలో డాక్టర్.రవికుమార్,గడ్డం శ్రీనివాస్,ప్రభాకర్ గౌడ్,గంగాధర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్, కొండగల్ శ్రీనివాస్,నవీన్ గౌడ్, సైనందం ముదిరాజ్, కందనెల్లి శ్రీనివాస్,సురేష్,విష్ణువర్ధన్ చర్య, విశ్వాచర్య,మున్నా,సత్యనారాయణ గౌడ్, ఎం.సాయి,అశోక్,శివాజీ,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక కాలనీ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం

– ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం

– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని గండి చెరువు గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు గండి చెరువు గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ సిహెచ్ భాస్కర్ చారి స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేన రెడ్డి,డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, రేషన్ దుకాణం ఏజెంట్ భాగ్యమ్మ తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిహెచ్ భాస్కరాచారి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదల నోటిలోకి రెండు ముద్దలా అన్నం వెళ్లాలని లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టడంతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తుందన్నారు.ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు చురగొంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి కొండలు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్స్ శ్రీశైలం, లలిత శేఖర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్రం రంగారెడ్డి, రాజు గౌడ్, బరిగెల రాము, లలిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క మాధవరెడ్డి సిహెచ్ చారి కారోబార్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది యూత్ కాంగ్రెస్ జి.రవి గ్రామ పెద్దలు.మహిళలు.యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాని ఆపలేరు..!

- ప్రజాపాలనలో ఇంత అప్రజాస్వామికమా..?
- ప్రకృతిని కాపాడవలసిన ప్రభుత్వం
- అభివృధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తుంది
- పాత్లావత్ గట్ట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు






**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద పోలీసుల నిర్భంధాన్ని బీఎంపీ పార్టీ, భారత్ ముక్తి మోర్చా, ఎల్ హెచ్ పి ఎస్ తీవ్రంగా ఖండించింది. 400 ఎకరాల యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టె ప్రయత్నలను ప్రభుత్వం విరమించుకోవాలని హైద్రాబాద్ కు ప్రాణవాయువు ను అందించే లన్స్ లాంటిదని, జంతువులకు రక్షణ గా ఉండే ప్రకృతిని కాపాడవలసిన ప్రభుత్వమే అభివృధి పేరుతో ప్రకృతిని నాశనం చేస్తుందని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. ప్రజా పాలన అంటూ ఒకే సామజిక వర్గానికి మంత్రి పదవులు, ఇప్పటివరకు లంబాడి సామజిక, వర్గం, మైనారిటీ సామజిక వర్గానికి ఒక్క మంత్రి పదవులు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా భారత్ ముక్తి మోర్చా, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ గతంలో రాహుల్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ కి రెండు సార్లు వచ్చి వెళ్లారు మరి అలాంటిది విద్యార్థులపైన ఇన్ని అరాచకాలు జరుగుతున్నా పర్యావరణం పై ఇంత అక్రమంగా సొంత ప్రభుత్వం వ్యవహారిస్తున్న ఎందుకు స్పందించడం లేదని పిల్లల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం పణంగా పెడుతుంటే రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. హైద్రాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ లో జరుగుతున్న ధర్నాలో పాల్గొని మద్దతు తెలుపడానికి వెళ్తున్న భారత్ ముక్తి మోర్చా, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులను ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్ కు తరలించారని గోవింద్ నాయక్ అన్నారు.

## పూర్వ రంగారెడ్డి జిల్లా నుండి మంత్రివర్గంలో బీసీలకు అవకాశం కల్పించండి సామాజిక న్యాయాన్ని పాటించండి

- అత్యధిక బీసీ జనాభా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా
- బీసీల భాగస్వామ్యం చట్టసభల్లో మంత్రివర్గంలో జిల్లా, రాష్ట్రస్థాయి పదవుల్లో శూన్యం
- వికారాబాద్ జిల్లా టీ–జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్



**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** గత ప్రభుత్వాలలో 2004 సంవత్సరం నుంచి 2024 వరకు 4 ప్రభుత్వాలలో అలాగే ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పటివరకు పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్కసారి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మంత్రివర్గంలో స్థానం కేటాయించక పోవడం చాలా బాధాకరమని వికారాబాద్ జిల్లా టీ–జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రా రెడ్డి పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2004 నుంచి 2013 వరకు రెండుసార్లు మంత్రిగా అలాగే తెలంగాణ స్వరాష్ట్రంలో 2019 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా టీ–జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ స్వరాష్ట్ర తొలి మంత్రివర్గంలో పట్నం మహేందర్ రెడ్డి పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2014 నుంచి 2018 వరకు అలాగే 2023 లో ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు మంత్రిగా పనిచేయడం జరిగిందని, అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి శాసనమండలి చీఫ్ విప్ గా కొనసాగుతున్నారని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సిహెచ్ మల్లారెడ్డి 2019 నుండి 2023 వరకు మంత్రి గా పదవి చేపట్టారని, జిల్లా నుండి పట్నం సునీతా రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా రెండుసార్లు, ప్రస్తుత వికారాబాద్ జిల్లా నుండి ఒకసారి జిల్లా పరిషత్ చైర్మన్ పని చేయడం జరిగిందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా అత్యధిక బీసీ జనాభా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి బీసీల భాగస్వామ్యం చట్టసభల్లో, మంత్రివర్గంలో జిల్లా తోపాటు రాష్ట్రస్థాయి పదవుల్లో శూన్యం అనే విషయం గ్రహించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఇప్పటి వరకు బీసీలకు అవకాశం కల్పించలేదు కావున బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్వ రంగారెడ్డి జిల్లాలో మంత్రి పదవి ఇవ్వడానికి బీసీ ఎమ్మెల్యేలు లేని పక్షంలో ఎవరైనా అర్హులైన బీసీలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవిని కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించాలని కోరుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు పదవుల కోసం రాజకీయ పార్టీలను అడుక్కోవడం మానేసి జనాభా ప్రాతిపదికన ఎన్నికలు ఏవైనా తమ ఓట్లను తమ బీసీ అభ్యర్థులకే వేసుకుని బీసీ నాయకుల ప్రాతినిధ్యాన్ని చట్టసభల్లో పెంచి రాజ్యాధికార సాధన దిశగా కృషి చేయాలని వికారాబాద్ జిల్లా టీ–జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఈ సందర్భంగా కోరారు.

## గుర్తు తెలియని మహిళ శివం లభ్యం

ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు డిఎస్పి





**తాండూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రం సమీపంలో గల కోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఓ కాలువలో ఒక గుర్తు తెలియని మహిళ శవం లభించిందని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటన లో వెల్లడించారు. మహిళా శవం లభ్యం కావడంతో తాండూర్ డిఎస్పి బాలకృష్ణా రెడ్డి, రూరల్ సీఐ నాగేష్, తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని మహిళ శవం దగ్గర ప్రాంతాన్ని పరిశీలించినట్లు చెప్పారు. శవాన్ని గుర్తించేందుకు పోలీసులు వివరాల కోసం ఆరా తీశారు. కాలినం గాయాలతో మృతి చెందిన మహిళా వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతి చెందిన మహిళ మొహం పై పెట్రోల్ పోసి నిప్పుతో తగలబెట్టినట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలి ఎడమ చేతి మణికట్టుపై పచ్చబొట్టుతో యశోద అనే పేరు తెలుగులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిదంగా ఆ మహిళ ఎరుపు రంగు జాకెట్ ,పింక్ రంగు లంగా కలిగి ఉందని చెప్పారు. శవం పక్కల ఎరుపు, పింక్ రంగు గల పూల చీర శవానికి సమీపములో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన మహిళను గుర్తుపట్టగలిగితే ఈ క్రింద తెలియజేసిన ఫోన్ నెంబర్లలో పెద్దేముల్ ఎస్సై 87126 70053, తాండూర్ రూరల్ సీఐ నగేష్,8712670051 తాండూర్ డీస్పీ బాలకృష్ణారెడ్డి 8712670017, నెంబర్ల కు ఫోన్ చేసి తగిన సమాచారం ఇవ్వాలని కోరారు.

## చిన్నారుల భవిష్యత్తుకు తొలిమెట్టు మకోన్స్ డే కేర్ స్కూల్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత చిన్నారులను కంటికి రెప్పలా కాపాడు కుంటూ వారి ఆలనా పాలనా చూసుకోవడంలో మకోన్స్ డే కేర్ స్కూల్ ముందు వరసలో ఉంటుందని మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులో గల కొలను శివారెడ్డి కాలనీలో మంగళవారం నూతనంగా మకోన్స్ డే కేర్ స్కూల్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి నూతన మకోన్స్ డే కేర్ స్కూల్ నిర్వాహకులు వెంకటేష్‌తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు స్కూలుకు వెళ్లేందుకు వారిని అన్ని విధాలుగా సిద్ధం చేసి చిన్నారులను ఓపికతో వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ పిల్లల్లో స్కూలుకు వెళ్లే ఆసక్తిని పెంపొందించేందుకు కుంట్లూరు సమీపంలో డే కేర్ ప్రీ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులు వెంకటేష్ ను ఆయన అభినందించారు. ఇలాంటి స్కూల్స్ నిర్వహించాలంటే ఎంతో ఓపిక సహనం అవసరమని ఆయన అన్నారు. అనంతరం నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ తమ స్కూల్లో జాయిన్ చేసే చిన్నారుల కోసం స్మార్ట్ టాకింగ్ పెన్ సహాయంతో చిన్నారులకు పదాలపై అవగాహన కల్పించడమే కాకుండా ఎంటర్టైన్మెంట్ అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులు సరదాగా ఆడుకుంటూ నేర్చుకునేందుకు బొమ్మలే కాకుండా సుమారు 150కి పైగా ఎడ్యుకేషన్ ఎక్విప్మెంట్స్ అందుబాటులో ఉంచామని, చిన్నారుల కోసం మినీ స్విమ్మింగ్ పూల్, సాఫ్ట్ టాయ్స్ అందుబాటులో ఉంచామన్నారు. డే కేర్ స్కూల్ కు వచ్చే పిల్లలు తాము స్కూల్లో ఉన్నామనే భావనను మరచిపోయి ఇంటిని తలపించేలా చిన్నారులకు మంచి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఏ.మన్మోహన్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చామ కృష్ణారెడ్డి, పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి సుజాత కిషన్ గౌడ్, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి కొండల్ గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు జోర్క గీతా శ్రీరాములు, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి, చెవుల హరిశంకర్ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు జోర్కా రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు





**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్, నాయకులు లక్ష్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శివరాజులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మారు మూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమన్నారు. రూ 10 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో నిర్మిస్తున్నామని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం ఎప్పటికి మరవలేమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ఎన్ని నిధులైన విడుదల చేస్తారనే నమ్మకం మాకు ఉందని చెప్పారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు మా గ్రామస్తుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుర్వ గోపాల్, ఆంజనేయులు, అబ్దుల్ రహీం, అమీన్ సాబ్,సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం







**మోమిన్ పెట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి :** మోమిణపేట మండల కేంద్రం గ్రామంలో ఈ రోజు ప్రభుత్వం చేపట్టిన సన బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం పలు గ్రామాలు చక్రంపల్లి మోమిన్ పెట్ దేవరంపల్లి కేసారం గ్రామాలలో మార్కెట్ కమిట చైర్మన్ మహేందర్ రెడ్డి అన్న సుభాష్ అన్న ఏరాజ్ పాషా అన్న సురేందర్ అన్న ఏజాజ్ పటేల్ సోషల్ మీడియా కన్వినియర్ షానవాజ్ చంద్రన్న ఎంపీడీఓ డిప్యూటి యం ఆర్ ఓ రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ విల్లజి సెక్రెటరీ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ మెంబర్స్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనరు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం





**మోమిన్పేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి :** ఈ రోజు టేకుల పల్లి గ్రామం మోమిన్ పెట్ మండలం లో రాష్ట్ర శాసన సభపతి గారి ఆదేశాల మేరకు షాపు లోని రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ చారి.గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి. మండల మైనార్టీ సెల్ ఉప అధ్యక్షులు నాజిం జిల్లా యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ పరమయ్య మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మాజీ మెంబర్ వెంకట్ యస్టిసెల్ వైస్ ప్రెసిడెంట్ పాండు మాజీ మెంబర్ సిరాజ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మురళి ఫయాజ్ రహమత్ రమేష్ సామెల్ మోహిజ్ కాజ డీలర్స్ సుశీల శ్రీకాంత్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనారు టేకుల పల్లి కాంగ్రెస్ పార్టీ

## ఒడిస్సీ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో డిజిటల్ కమ్యూనికేషన్లో సరికొత్త విప్లవం

- ఈ ప్రొడక్ట్స్‌తో ఈమెయిల్, స్మార్ట్‌ఫోన్ యూజర్లకు మేలు



**శేరిలింగంపల్లి, మార్చి 02 (ప్రజాజ్యోతి):** డిజిటల్ భద్రతా సమస్యలను పరిష్కరించేందుకు చెన్నైకి చెందిన ఒడిస్సీ టెక్నాలజీస్ లిమిటెడ్ రెండు కొత్త సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్స్‌ను విడుదల చేసింది.ఈ ప్రొడక్ట్స్ ను డిజిటల్ కమ్యూనికేషన్లో సరికొత్త విప్లవంగా భావించవచ్చు.అవి.. ఎక్స్‌జోర్క్‌సైన్ మెయిల్, ఎక్స్‌జోర్క్‌సైన్ స్పాట్.ఈ సందర్భంగా ఒడిస్సీ సీఎండీ బీ రాబర్ట్ రాజా మాట్లాడుతూ ఈ ప్రొడక్ట్స్ ప్రపంచవ్యాప్తంగా 200 మిలియన్ల ఈమెయిల్ వినియోగదారులకు, ఒక బిలియన్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు మేలు చేయనున్నాయన్నారు.ఇటీవల 'డిజిటల్ అరెస్ట్' అనే పదం ప్రజల్లో విస్తృతంగా వినిపిస్తుందని తెలిపారు. ఇది చట్టపరమైన పదం కాదన్నారు. అయినా, ఇది ప్రజలలో విస్తృతంగా ఉందన్నారు. ఈ డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున మోసాలకు కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ఐడెంటిటీ థెఫ్ట్, డిజిటల్ బ్లాక్‌మెయిల్, ఎక్స్‌టార్షన్, రాన్సమ్‌వేర్ దాడులు పెరుగుతున్నాయన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు సెక్యూరిటీ సూచనలు, సాఫ్ట్‌వేర్ అప్డేట్‌లు వస్తున్నా మోసాలు తగ్గడం లేదన్నారు. ఈ సమస్య అంతర్జాతీయ స్థాయిలో విస్తరించిందన్నారు. యూఎస్‌లోనూ టోల్ టెక్స్ట్, ఇతర స్కామ్‌లకు సంబంధించి హెచ్చరికలు మాత్రమే ఇస్తున్నారని. సరైన పరిష్కారం అందించడం లేదని తెలిపారు.ఈ సమస్యలు ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న భద్రతా చర్యల ద్వారా పరిష్కారం కావడం లేదన్నారు. ఆర్థిక రంగానికి సంబంధించి భద్రతా సాఫ్ట్‌వేర్‌ను అందిస్తున్న అనుభవంతో ఈ సమస్యల మూలాన్ని కనిపెట్టామన్నారు. అన్ని మోసాల వెనుక ఉన్న ప్రాథమిక కారణం 'డిజిటల్ ఐడెంటిటీ అసిమ్మెట్రీ' (అసమానత) అనే దాన్ని హ్యాకర్లు, మోసగాళ్లు తమ లక్ష్యాలను స్పష్టంగా గుర్తించగలుగుతున్నారని తెలిపారు. బాధితులు మాత్రం తమను ఎవరు టార్గెట్ చేస్తున్నారో? తెలియని స్థితిలో ఉంటున్నారని పేర్కొన్నారు. ఒడిస్సీ ప్రొడక్ట్స్ ఈ సమస్యను నేరుగా పరిష్కరించనున్నాయని తెలిపారు.తమ ఈమెయిళ్లు, ఎస్ఎంఎస్‌లు, ఇతర సందేశాలను ధృవీకరించుకునే అవకాశాన్ని కల్పించడం ద్వారా హ్యాకర్ల బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. ఇకపై బాధితులకు తమ భద్రతను స్వయంగా నియంత్రించే శక్తి లభిస్తుందన్నారు.ఈ పరిస్థితి కొంతవరకు కోవిడ్ మహమ్మారి సమయంలో తీసుకున్న చర్యలను తలపిస్తుందన్నారు. మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటి చర్యలు తీసుకున్నా ఆ మహమ్మారిని పూర్తిగా అదుపు చేసినది వ్యాక్సిన్ మాత్రమేనన్నారు. డిజిటల్ భద్రత కోసం మేము విడుదల చేసిన ఈ పరిష్కారాలు అసలు సమస్యను పరిష్కరించగలవన్నారు. కార్పొరేట్ సంస్థల కోసం అల్ట్రాసైన్ ఎంటర్ప్రైజ్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేశామన్నారు. దీని ద్వారా పెద్ద సంస్థలు మిలియన్ల సంఖ్యలో డిజిటల్ సంతకం చేసిన మెయిళ్లు, ఎస్ఎంఎస్లను తమ కస్టమర్లకు పంపగలుగుతారన్నారు. సంస్థకు చెందిన ఏదైనా అధికారి ఆ వ్యక్తిని ధృవీకరించడం జరుగుతుందని తెలిపారు.శాస్త్రవేత్తలకు వారి విశ్వవిద్యాలయం ధృవీకరణ ఇవ్వగలదన్నారు. యూజర్లు తమ వివరాల్లో ఏవి పంచుకోవాలి, ఏవి రహస్యంగా ఉంచుకోవాలి అనేది కూడా స్వతంత్రంగా నియంత్రించగలరని తెలిపారు. సోషల్ మీడియాలో యూజర్ వయస్సును ధృవీకరించడానికి పరిపూర్ణ పరిష్కారం అందించనుందన్నారు. యూజర్ ఇతర వ్యక్తిగత డేటాను ప్రైవసీ ఉల్లంఘన లేకుండా మాత్రమే ధృవీకరించవచ్చని తెలిపారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు



జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపిన జిల్లా ఎస్పీ, దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించిన జిల్లా ఎస్.పి. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
హనుమాన్ వాడలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఆ తరువాత



శ్రీ భక్త అభయాంజనేయ స్వామి దేవాలయ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులను జీవన్ రెడ్డి అభినందించినారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో



జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్ సహయ బీసి అభివృద్ధి అధికారి గౌడ సంఘ ప్రతినిధులు, బిసి,ఎస్సి మరియు ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జాగ్రత్త దివాస్ లో భాగంగా అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
సైబర్ జాగ్రత్త దివస్ లో భాగంగా ఈరోజు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సెల్ డిఎస్పి డివి






రంగారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ ఎన్. కృష్ణ గౌడ్ మరియు జగిత్యాల టౌన్ విమెన్ సుప్రియ లు జగిత్యాల పట్టణంలోని స్థానిక వాణినగర్ లోని గీతా విద్యాలయం హైస్కూల్లో విద్యార్థులకు ఆన్లైన్ బెట్టింగ్స్, ఐపీఎల్ టికెట్స్ మోసాలు గూర్చి అవగాహన కల్పించారు.

## కని పెంచిన 'అమ్మకే అమ్మ' అయ్యాడు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
అనారోగ్యంతో జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరిన జ్యోతి అనే మహిళకి నాలుగేళ్ల కుమారుడు అన్నీ తానయ్యాడు. ఏమి



తెలియని వయసులో తల్లికి అన్నం తినిపిస్తూ, కాళ్లు నొక్కుతూ సపర్యలు చేస్తున్నాడు. తనను కనిపెంచిన అమ్మకే అమ్మలా మారి జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. తల్లిని కంటికి రెప్పలా చూసుకుంటున్న ఈ బాలుడిని ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు మెచ్చుకున్నారు.

# ఇందిరా భవన్లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)
దేశంలోని గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించి, కల్పించడం ప్రభుత్వ బాధ్యత గా భావించి.యూపీఏ పాలనలో ఉపాధి హామీ



ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో యూపీఏ హయాంలో ఛైర్పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టారు.వ్యవసాయ కూలీలకు ఉపాధి చట్టాన్ని తీసుకు వచ్చారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం.ఉపాధి పని దినాలు 100 రోజుల నుండి 150 పని దినాలకు పెంచాలని, రోజు వారి కూలీ రేటు 400 లకు పెంచాలని సోనియా గాంధీ కోరారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిరుపేదలకు వరంగా మారింది.కుల, మతాలకు అతీతంగా పని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమేగాకుండా, యూపీఏ పాలనలో ప్రాధాన్యత పథకంగా పరిగణించి,నిధులు కేటాయించారు.పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో ఉపాధి కూలీలకు రోజు వారు కూలీ రూ.400 చెల్లిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రూ.300 చెల్లిస్తున్నారు.ఉపాధి హామీ కూలీలకు చెల్లిస్తున్న రోజు వారి కూలీ రేటు రూ.300లను ఈ ఏడాది నుండి మరో రూ.7లు పెంచి, రూ.307 చెల్లిస్తున్నప్పటికీ కూలీలకు గిట్టుబాటు కావడం లేదు.గతంలో ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం మార్చి లో 25 శాతం, ఏప్రిల్, మే మాసాల్లో 30 శాతం చెల్లించారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలీ రేటు రూ. 400 లకు పెంచడంతో పాటు ఎండ తీవ్రత దృష్ట్యా వేసవి భత్యం ఏప్రిల్, మే మాసాలకు గాను 30% అదనంగా కల్పించుటకు కేంద్రానికి నివేదించాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు.ఉపాధి హామీ కులీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ.1000 చొప్పున సంవత్సరానికి రూ.12000 చెల్లిస్తున్నది.వ్యవసాయ పొలాలకు సాగు నీరు అందించే ఎస్సారెస్పీ కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగి, మట్టి, చెత్త చెదారం పేరుకుపోవడంతో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కాలువల మరమత్తుకు నిర్మాణాత్మక కార్యాచరణ రూపొందించి, వేసవిలో పనులు చేపట్టాలి.
కాలువ మరమత్తులు చేపట్టక పోవడం తో చివరి పొలాలకు నీరు అందక రైతులు విద్యుత్ అధికంగా వినియోగిస్తున్నారు.ఎస్ఆర్ఎస్పీ కాలువల పూడిక తీసేందుకు ఉపాధి హామీ ద్వారా పనులు చేపట్టాలని కోరుతున్నారు.
వ్యవసాయ కూలీల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యతగా భావించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి లేఖ రాస్తున్నాను.
రాష్ట్రంలో నీటి సంఘాల అవశ్యకత ఉన్నది..ప్రభుత్వ ఆలోచన కూడా చేస్తున్నది. ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం కల్పించేందుకు సీఎం ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి కోరారు.

## పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేది సన్న బియ్యం పథకం

- నిరుపేదలకు ఒక వరం...
- దేశంలోనే విప్లవాత్మకం
- సన్న బియ్యం పంపిణీ...
- అర్హులందరికీ
- సంక్షేమ పథకాలు అందిస్తాం...
- చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి)
రామడుగు మండలం వెధిరలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం.
దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ పథకం పేదలకు ఒక వరమని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశమని, ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రామడుగు మండలం వేదిర గ్రామం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సన్న బియ్యాన్ని లబ్దిదారులకు అందించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, ఏ ప్రభుత్వం ఉన్నా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరాల్సిందేనని పేర్కొన్నారు. ఆ విధంగా పేదల కోసం పకడ్బందీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే సన్నబియ్యం పథకం ప్రారంభించడమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసలు కలలో ఈ పథకం అమలు అవుతుందని ఊహించలేదని, ధనికులు తినే సన్నబియ్యాన్ని



పేదలకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ పథకం విప్లవాత్మక మైనదని, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరనీ, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని తెలిపారు. వీటన్నింటికి ముఖ్యమంత్రి చెక్ పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రతి పేదవారి ఇంటా ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీనీ ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని తెలిపారు. శ్రీమంతుల ఇండ్లకే పరిమితం అయిన సన్నబియ్యాన్ని ముఖ్యమంత్రి ఆలోచన మేరకు పేదలకు పంపిణి చేస్తున్నా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి తీరుతుందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల వారు, రైతు కూలీలు, మహిళలు, బీసీలు, దళితులకు ఆహారం పెట్టే మంచి పథకమని, ఇది నిజమైన ఆహార భద్రత పథకం అని పేర్కొన్నారు. భారతదేశం తెలంగాణ వైపు చూసేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని, ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వనుందని, ఇది నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లాలోని రేషన్ షాప్ ల ద్వారా తెల్ల కార్డుదారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగు తుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150 కి పైగా పెంచామని పేర్కొన్నారు. పేదలందరూ సన్న బియ్యం పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పిస్తుందని తెలిపారు.

## జిల్లా విద్యాధికారి రామును సన్మానించిన పి ఆర్ టి యు టీ ఎస్ నాయకులు

జగిత్యాల,ఏప్రిల్ 02,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యా శాఖ




అధికారి శ్రీ రాము ని ఘనంగా సన్మానం చేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి)
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన



వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గౌడ సంఘం గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్,మాచెర్ల అంజయ్య గౌడ్, జక్కే వీరస్వామి, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్,సంపునూరి మల్లేశం గౌడ్, మునిగల సుధాకర్ గౌడ్,బుర్ర ముత్తయ్యా గౌడ్,పురుషోత్తం సుగుణకార్,ఆశిష్ గౌడ్,సాగర్ గౌడ్,అనిల్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):
గౌడ జాతి ముద్దు బిడ్డ, బహుజన చక్రవర్తి, బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోట ను ఏలిన ధిరుడు అని చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బుధవారం గౌడ నాయకులతో కలిసి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమం లో చెపురి సత్యనారాయణ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,బోడిగే నంది గౌడ్, భైరగోని కిట్టు గౌడ్, పెరుమండ్ల రవీందర్ గౌడ్, బురుగు కుమారస్వామి గౌడ్, పెరుమాండ్ల వెంకటరాములు గౌడ్, బొడిగె తిరుపతి గౌడ్, బోడిగె రమేష్ గౌడ్,జగిరి మల్లేష్ గౌడ్, చేపూరి శ్రీను గౌడ్, చేపురి నారాయణ గౌడ్, బొడిగె శ్రీను గౌడ్,గౌడ యువజన నాయకులు బొడిగే గంగరాజు గౌడ్, బొడిగే శ్రీనివాస్ గౌడ్, గుర్రం సాయి కృష్ణ గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, జాగిరి సాగర్ గౌడ్, కోటగిరి ప్రశాంత్ గౌడ్,పాడల సతీష్ గౌడ్, బట్టు నరేష్ గౌడ్, బొడిగె యుగంధర్ గౌడ్, అజయ్ గౌడ్, జాగిరి సాయి గణేష్ గౌడ్ పాల్గొన్నారు.



## కిలోరేషన్ బియ్యం పై కేంద్ర సబ్సిడీ 40 రూపాయలు

### కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న అందరి రేషన్ కార్డులు విడుదల చేయాలి

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):
రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల



అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులుచొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్నకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించివినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని తెలిపారు. ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని, దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తున్నదని చెప్పారు. బి య్యంలో 75 శాతం సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా 25 శాతం మాత్రమే ఇస్తున్న ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.
బియ్యం సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదని, ప్రజలు తమ ప్రభుత్వ రేషన్ షాపు రశీదులను పరిశీలించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్, ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, ముంజాల అశోక్, దుర్మట్ల గంగరాజు, మునిందర్, , అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యాన్ని సద్వినియోగపర్చుకోవాలి

### -అడిషనల్ కలెక్టర్ భీమ్యా నాయక్

### కోనరావుపేటలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంబిస్తున్న జేసీ, డీఎస్వో తదితరులు

కోనరావుపేట: ఏప్రిల్ 2 (ప్రజజ్యోతి):పేద, మధ్యతరగతి ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అడిషనల్ కలెక్టర్ భీమ్యా నాయక్ కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం అంటే కేవలం ధనికులు మాత్రమే తింటారని అపోహ ఉండేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు కూడా సన్న బియ్యాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఇచ్చిన బియ్యాన్ని కొందరు వినియోగదారులు దళారులకు అమ్ముకున్నారన్న ఆరోపణలు న్నాయన్నారు. కానీ ఇప్పుడు ఇస్తున్న సన్న బియ్యాన్ని అమ్ముకోకుండా సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్వో వసంతలక్ష్మి, తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు కాంగ్రెస్ అధ్యక్షుడు. షేక్ ఫిరోజ్పష ,నాయకులు బొర్ర రవీందర్, గోపాల్, గొట్టె రుక్మిణి, శంకర్ తదితరులుఎ పాల్గొన్నారు.



## గ్రూప్ 1ఆఫీసర్ గా సెలెక్ట్ అయిన మంచాల సుజాతకు అభినందనలు



సత్తుపల్లి ఏప్రియల్2 ప్రజా జ్యోతి: పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో 2012-15 విద్యా సంవత్సరం లో బి ఎస్ సి బి జెడ్ సి పూర్తి చేసి గ్రూప్ -1 ఆఫీసర్ గా సెలక్ట్ అయిన మంచాల సుజాతను నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం అభినంధించింది. కల్లూరు మండలం పేరువంచ కి చెందిన అంజయ్య శిరోమణి దంపతుల కుమార్తె అయిన సుజాత కళాశాలలో లెక్చరర్స్ యొక్క ప్రోత్సహంతో కస్టపడి చదివి, డిగ్రీ లో సత్తుపల్లి పట్టణ ర్యాంక్ సాధించిందని, ఆనాడు కళాశాల యాజమాన్యం విద్యలో ఆమె యొక్క చురుకు దనాన్ని మరియు కష్టాన్ని గుర్తించి మెరిట్ స్కాలర్ షిప్ తో ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ఎన్నో గొప్ప గొప్ప విజయాలు సాధించిన నవభారత్ పూర్వ విద్యార్థుల మణిహారంలో తాను ఒక మణిపూసగా మారి,నవభారత్ బ్రాండ్ ను మరింత పెంచిందని దీన్ని స్ఫూర్తిగా తీస్కొని నేటి విద్యార్థిలోకం అత్యున్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డిగ్రీ విద్య తదనంతరం కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి,తన కృషిని కొనసాగిస్తూ గ్రూప్ -1 ఆఫీసర్ గా సెలెక్ట్ అయినందుకు ఆమె ను నవభారత్ డిగ్రీ కళాశాల చైర్మన్ గాదె నరసింహా రెడ్డి,కరెస్పాండంట్ జీవి లింగారెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్ ఎస్ రెడ్డి, యాజమాన్యం, టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు అభినందించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన ఆర్ఎం సరిరామ్

కల్లూరు ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి): వేసవిలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండులో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రీజినల్



మేనేజర్ ఏ సరిరాం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు,ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు.ఆర్టీసీ సిబ్బంది బస్టాండులో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు.ప్రతి సంవత్సరం మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు దాతలు సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి నవ్యకాంత్ మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని లీటర్ నీటిలో ఒక ప్యాకెట్ కలుపుకొని నీరసంగా ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు.విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు కృషితోనే దాతలు ముందుకొచ్చి మజ్జిగ ప్యాకెట్లు కూలింగ్ మినరల్ వాటర్ అందిస్తున్నారని వారికి దాతలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి,ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,కంట్రోలర్స్ యంగల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్ ముజాహిద్

బూర్గంపహాడ్,ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి): బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రేషన్ షాప్ నందు రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ ముజాహిద్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్నవారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# దేశ చరిత్రను తిరగరాసిన సన్న బియ్యం పథకం: ఎమ్మెల్యే మట్టా

### కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి

సత్తుపల్లి ఏప్రియల్2 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలులో ఇచ్చిన భాగంగా



నిరుపేదలకు సన్నబియ్యం అందిస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మాట ప్రకారం,ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం పట్టణంలోని 23వ వార్డు 5వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని, భారతదేశ చరిత్రలో ఎప్పటి వరకు ఎవరు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి సాహసం చేయలేదని,కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని, దీని ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు ప్రజలు కష్టసుఖాలు తెలుసునని,వారికి ఏమి కావాలో అనుక్షణం అనుక్షణం ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు వైపే మొగ్గు చూపుతున్నారని తెలియజేశారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్కపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు వారి సహకారంతో కల్లూరు, సత్తుపల్లి హాస్పిటల్ ప్రారంభోత్సవాలు జరుగుతాయని, ఇటీవల కల్లూరు గూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు శ్రీకారం చుట్టామని అన్నారు. అతి త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు నిర్మాణ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు,మధ్యతరగతి కుటుంబాలకు ఎక్కువ లబ్ధి చేకూరుతుందని, బి ఆర్ ఎస్ నాయకుల మాటలు విని మోసపోవద్దని,వారి అబద్ధ మాటలకు లొంగవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, ముందు ముందు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని,ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందాలనే ఉద్దేశంతో పరిపాలన సాగుతుందని అన్నారు. అదేవిధంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో వెంసూర్ మండలంలో పలుచోట్ల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఇలాంటి పథకాలను నిరుపేదల సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో



పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, రఫీ, వినుకొండ కృష్ణ,యూనిస్,గంగ్ర విజయసారధి రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,దూదిపాళ్ల రాంబాబు,తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆధాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు



అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్క్రూటినీ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ-వెరిఫికేషన్ చేస్తామని, సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్ధిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### లింగరాంతండాలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన భీమిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి





క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని లింగారం తండా గ్రామపంచాయతీలో ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వడిత్య రామ్మూర్తి, చాట్ల పరుశురాం, బానోతు నాగేశ్వరరావు, స్థానిక డీలర్ బానోతు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు వేణు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రవి నాయక్, వడ్త్యా బాలాజీ నాయక్, లచ్చు నాయక్, శేఖర్ రెడ్డి, సీతారాములు, మంత్రు, శంకర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. కూసుమంచి మండలం గుర్వాయిగూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సన్నబియ్యం ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య , బానోతు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిపై ముఖ్య మంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి

### సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

భద్రాచలం టౌన్,,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): ఏప్రిల్ 6న భద్రాచలం పట్టణం లో జరుగు శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరైతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బిజెపి



మంత్రులు భద్రాచలం పట్టణ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు.ఈ నిరాహార దీక్షను లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు సమస్యపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని,ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించాలని డిమాండ్ చేశారు,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణితో ఉన్నదని, గత 10 ఏండ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం నియోజకవర్గం లోని 4 మండలాలను ఆంధ్రలో కలిపి తీవ్ర అన్యాయం చేసిందని, నేడు భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేందుకు పోలవరం ఎత్తు పెంచి నిర్మాణం చేసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించడం దారుణమని అన్నారు. భద్రాచలం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రీ సర్వే చేసి నిర్దిష్ట అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో కలిపిన 5 పంచాయతీలను తెలంగాణలో కలపడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని,ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గారు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోనూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తోనూ చర్చించేందుకు సత్వరమే కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కరకట్ట ఇరువైపులా ఎత్తు పెంచి పొడిగించేందుకు ఇంజనీరింగ్ నిపుణులతో అంచనాలు వేసి కావలసిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పొడిగింపు నిర్మాణ పనులు



సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా భద్రాచలం పట్టణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం రాముని జపం చేస్తున్న బిజెపి ప్రభుత్వం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. భద్రాచలం రామాలయాన్ని రామాయణం సర్క్యూట్ లో చేర్చాలని, భద్రాచలం కు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, ఎస్ డి ఫిరోజ్, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, దనకొండ రాఘవయ్య, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, కాకా రమణ, పుణ్యవతి, జి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో మండల పరిషత్





ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు నాలుగు లక్షలతో నిర్మించే ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పర్సా వెంకట్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వీరబోయిన వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు సవలం కృష్ణ , మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరావు , సీనియర్ నాయకులు వీరబోయిన పుల్లారావు , వీరబోయిన నాగరాజు , బొమ్మనబోయిన నాగేశ్వరావు , బన్నె నాగేశ్వరావు , జడ వెంకటేష్ , వీర బోయిన బాలాజీ , పద్దం కన్నయ్య , పంచాయతీ కార్యదర్శి ధారావత్ బాలాజీ , విద్యార్థుల తల్లిదండ్రులు. కార్యకర్తలు పార్టీఅభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదరపు కలెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు, పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ఆదర్శంగా తీసుకొని భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సహకారంగా సాగే సూచనలు చేయడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో సారిక కారంచంద్. అబ్కారి శాఖ ఎస్సై ఎం బసవ, బండి రాజు గౌడ్, కమ్మగాని శంకర్ గౌడ్, దురిశెట్టి నాగేశ్వరరావు, దొంతి సర్వ హరినాథ్ బాబు, ఇజ్జ గాని రవి గౌడ్, కోదుమూరి సత్యనారాయణ, వెంకన్న గౌడ్, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఐదుగురికి జరిమానా

పాల్వంచ, ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఐదుగురు వ్యక్తులకు జరిమానా విధిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసుల వివరాలు ఇలా పాల్వంచ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుమన్ వాహనలు తనిఖీ చేస్తుండగా, పాల్వంచ టౌన్‌కు చెందిన ఐదుగురు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనాలు నడుపుతుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించారు,ఈ పరీక్షలో వారు అధిక మోతాదులో మద్యం సేవించినట్లు రికార్డయింది,దీంతో వారిని పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా,విచారణ అనంతరం ఐదుగురికి రూ.6,500 జరిమన విధిస్తూ జడ్జి మెండు రాజమల్లు తీర్పు ఇచ్చారు,అనంతరం సదరు వ్యక్తులు కోర్టులో జరిమానా చెల్లించారు.

# రేషన్ బియ్యం పంపిణీపై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం

**5కిలోలు కేంద్ర ప్రభుత్వానిదైతే 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. వాడవాడల కాంగ్రెస్ నేతలు,ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అద్భుత పథకంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మాత్రం కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుందని ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ సొమ్మొకరిది.. సోకొకరిది" అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, పేద ప్రజలకు ఇచ్చే 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే ఇస్తుందని, కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్లు,మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని,కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పే మాటలు.. చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మండిపడ్డారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం. అప్పులే పుట్టట్లేదు,ఖజానా ఖాళీ అయింది, అని చేతులెత్తేసిన మీకు సన్న బియ్యానికి డబ్బులెక్కడ నుంచి వచ్చినవి అని ఈ సందర్భముగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు తాము ఇచ్చిన ఎన్నికల హామీలు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 నగదు,4,000/- వృధాప్య పింఛన్ ఇవ్వలేదు, కౌలు రైతులకు 12,000/- ఇవ్వలేదు, మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు,పూర్తిగాని రైతు భరోసా, ఇలా అన్ని పథకాలు పక్కకు పెట్టి, "అత్త సొమ్ము అల్లుడు దానం "అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటుందని, త్వరలోనే భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని,ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామని,రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుందని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**సబ్బండ వర్గాల సమానత్వానికి పాటుపడిన పాపన్న**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

హైదరాబాద్, ఏప్రిల్2(ప్రజాజ్యోతి): తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు. బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘన నివాళులర్పించారు. పాపన్న గౌడ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాలనలో సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి, వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బహుజనుల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటు పడింది. పాపన్న గౌడ్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**సమయాన్ని పొడిగించిన యాజమాన్యం**

హైదరాబాద్, ఏప్రిల్2(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో.



మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

# చలో సెక్రటేరియట్ ముట్టడినీ జయప్రదం చేయండి

**- ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన అంటే విద్యార్థుల హక్కులను కాలరాయడమేనా**

**- 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి**

**- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ**

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జరగబోయే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడి జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, కొప్పుల రవీందర్,ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు భూపేందర్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాడుతుంటే వారిని అక్రమంగా వీధి రౌడీలాగ లాక్కొని వెళ్ళి అరెస్ట్ చేయడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సిగ్గుమాలిన చర్య అని, యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీ ఉనికి ప్రమాదంగా మారుతుందని,ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకరమైన పరిస్థితులను ముందుగానే గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాల కు అవసరమైన భూములు చేజారి పోతే భవిష్యత్తు తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికి ప్రమాదం అని న్యాయబద్ధంగా




400 ఎకరాల భూముల రక్షణ కోసం శాంతియుతంగా నిరసన కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి ఆ ప్రజాస్వామికంగా, విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని వేల కోట్ల విలువైన హెచ్. సి. యు భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ కుట్ర పన్నుతోందని అన్నారు. అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్నో వృక్ష , జంతు జాతులకు నిలయంగా ఉన్న ఆ భూములను వేలం వేయడం సరికాదన్నారు. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుతంగా ప్రజాస్వామిక బద్ధంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ ఆడవాళ్లను కూడా చూడకుండా జుట్టు పట్టుకొని మరి ఈడ్చుకుంటూ వాహనాల్లో నిర్బంధించారని ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం అప్ ప్రజాస్వామికంగా విద్యార్థులపై అక్రమ అరెస్టులు పెట్టడం ఏంటి అని వారు ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని వారి ప్రభుత్వం యొక్క నియంత పాలనకు నిదర్శనంగా చెప్పవచ్చు అని అన్నారు. హెచ్. సి.యు భూములను యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని ఖండించారు.

# విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**-అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతె పెళ్లి చేసుకోవాలి**

**-ఏసీపి శ్రీరామ్ ఆర్య**

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి: విద్యార్థులు మాదకదర్వ్యాలకు దూరంగా ఉండాలని డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎసిపి శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు



ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం పై తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ %గ్రాన్ణా% పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి పిల్లలందరూ పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలన్నారు.18 సంవత్సరాలు నిండిన తర్వాత అమ్మాయిలు పెళ్లి చేసుకోవాలని, బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని తద్వారా బాల వివాహాలు జరగకుండా చర్యలు తీసుకువచ్చన్నారు.తద్వారా బాలికలకు రక్షణ లభిస్తుందని పోక్సో చట్టం అమ్మాయిలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందని



అన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదువుకొని జీవితంలోఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు డైల్ చేయాలన్నారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులందరూ వారికి ఇష్టమైన రంగంలో ఎదిగి జీవితంలో ఉన్నతంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలస్వామి,శ్యామ్సుందర్, మల్లేష్, ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ కోసమే సెంట్రల్ వర్సిటీ భూములు

మొదటిపేజీ తరువాయి..

విధ్వంసం చేస్తున్నారన్నారు. భూములను కాపాడుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని.. భారత జాతీయ పక్షి నెమళ్లు కాపాడాలని ఘోషిస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే.. వాటిని తాకట్టు–పెట్టి రూ.20వేలకోట్ల అప్పు తెచ్చారని.. శత్రుదేశాలపై యుద్ధం చేసినట్లు– హెచ్‌సీయూపై సీఎం, రాష్ట్ర ప్రభుత్వం దాడి చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ నీచంగా వ్యవహరిస్తున్నారని.. ఒక జింకను చంపితే ఐదేళ్ల శిక్ష సల్మాన్ ఖాన్‌కు పడితే.. వందల నెమళ్లు.. జింకలను చంపుతున్న రేవంత్‌రెడ్డికి ఎన్నేళ్ల శిక్ష పడాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. యూనివర్సిటీ– విధ్వంసంపై రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బతకొద్దా? అంటూ నిలదీశారు. ఇదిలావుంటే ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ–లో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటు–న్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీ లోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ– స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిందని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు.

# నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్ కేటీ–ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి,



పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ–ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు– ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రొసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు–లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు–వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## ఇంటర్ కాలేజీలకు జూన్ 1వరకు సెలవులు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

**అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి వాయుసేన**

# గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..



(లేఖ సంఖ్య: 5608/ఎయిర్ పోర్ట్స్/2024, తేదీ: 18.12.2024) భారత వాయుసేన (ఐఏఎఫ్) వాయుసేన అధికారులు సుముఖతవ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలి స్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు, తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేం దుకు కావాల్సిన అనుమతు లు మంజూరీ చేస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖ ద్వా రా తెలిపినట్టు ఆయన వివరిం చారు. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి మరి యు ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎ యిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించిన ట్టు తెలిపిన మంత్రి పౌర వి మానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడం, పౌర టర్మినల్ ఏ ర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ (విమానాలు నిల్పోవడానికి, మలుపులు తిరగడానికి మరి యు ఇతర విమానయాన కార్యకలాపాలకు ఉపయోగించే నిర్దిష్ట ప్రాంతం) వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చే యాల్సి ఉందని ఆయన తెలి పారు. ఇందుకు అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారి టీ ఆఫ్ ఇండియా (ఎఎఐ)కు సమకూర్చుకోవాలని వాయుసేన అధికారులు లేఖలో సూ చించినట్టు మంత్రి తెలియజే శారు. అంతేకాదు, ఎయిర్ పోర్ట్ కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రపోజ ల్స్ ను భారత వాయుసేనకు సమర్పించాలని కోరి నందున అందుకు సంబంధించిన తదు పరి కార్యాచరణను అధికారు లతో సమీక్షిస్తున్నామని, అతి త్వరలోనే అన్ని వివరాలతో కూడిన నివేదికను రూపొందిం చి కేంద్రానికి, సంబంధిత విభా గాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలి పారు.తెలంగాణలో మొన్న మామునూర్, నేడు ఆదిలాబా ద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తు న్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కేం ద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కి, రాష్ట్రంలో ఏయి ర్ పోర్ట్ ల ఏర్పాటుకు అండగా నిల బడుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మం త్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ న్యవాదాలు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967